ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 11-04- 2026 | సంపుటి: 17, సంచిక: 9, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## అమెరికా - ఇరాన్ మధ్య నేడు శాంతి చర్చలు

### - పాక్ మధ్యవర్తిత్వం



ఇస్లామాబాద్ ఏప్రిల్ 10: పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో శనివారం ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగనున్నాయి. చర్చలకు హాజరయ్యేందుకు అమెరికా తరఫున ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వా న్స్ ఇస్లామాబాద్ చేరుకున్నారు. కానీ, ఇరాన్ ఈ చర్చలకు హాజరవుతుందా లేదా అనే అంశంపై సందిగ్ధత నెలకొన్నది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ బేషరతుగా ఆపాలని, దాడులను అడ్డుకోవడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ మండిపడింది. ఒకవైపు శాంతి గురించి మాట్లాడుతూనే..

తరువాయి 2వ పేజీలో...

# ప్రతి గడపకూ సంక్షేమ కాంతి



## ప్రతి రైతుకూ ప్రభుత్వ భరోసా : మంత్రి పొంగులేటి

- కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన
- రూ. 1.52 కోట్లతో ప్యాక్స్ గోదాముల ప్రారంభం
- 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల సీఎంఆర్ఎఫ్ ఊరట
- అర్హులైన ప్రతి నిరుపేదకూ ఇందిరమ్మ ఇళ్లు

పాలేరు ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి శుక్రవారం రాష్ట్రంలో పేదల పక్షపాతిగా, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు.

**- అన్నదాతకు 'భూ భారతి' రక్షణ**

చేగొమ్మ గ్రామంలో రూ. 1.52 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం. ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా సర్వే మ్యాప్‌లతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా 3.80 లక్షల మందికి అందజేశాం.

**వైద్యానికి పేదరికం అడ్డంకి కాకూడదు**

కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. వైద్యం కోసం పేదవాడు అప్పుల పాలు కాకూడదన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని, అందుకే గతంలో కంటే రెట్టింపు నిధులను వైద్యానికి వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

**వైద్యం, విద్యలో పేదలకు ప్రభుత్వ పూర్తి భరోసా**

ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డితెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌళిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో

తరువాయి 2వ పేజీలో...

## కమీషన్ రాజ్యంలో రేవంత్!

### సీఎం పై కవిత ఘాటు విమర్శలు



**నామినేషన్ టెండర్లపై ఆగ్రహం**

- రూ.1148 కోట్ల పనులపై సందేహాలు
- హెచ్ఎండీఏలో భారీ అవకతవకలు
- రియల్ ఎస్టేట్ పై బెదిరింపుల ఆరోపణ
- కాళేశ్వరం మరమ్మత్తులపై అనుమానాలు
- మహిళ బిల్లు, బీసీల అంశంపై వ్యాఖ్యలు

2లో

## ప్రేమకు ప్రతీకారం

### పెళ్లి నిరాకరణతో ప్రియుడి క్రూర నిర్ణయం

- హెచ్ఐవి రక్తంతో ఇంజక్షన్ షాక్-యువతి జీవితంపై చీకటి నీడ
- అవమాన భారంతో ఆత్మహత్య -నిందితుడు పోలీసుల అదుపులో
- వైద్యుల పర్యవేక్షణలో బాధితురాలు (మరణానికి ముందు)
- సంబంధాల్లో నమ్మకం లేకపోతే విషాదం
- సమాజానికి హెచ్చరికగా మారిన ఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం) :

ప్రేమను ప్రతీకారంగా మార్చుకున్న ఒక యువకుడి క్రూర నిర్ణయం, అమాయక యువతి ప్రాణాలను బలిగొన్న దారుణ ఘటన మేడ్చల్‌లో చోటుచేసుకుంది. పెళ్లికి నిరాకరించిందనే కోపంతో హెచ్ఐవి రక్తాన్ని ఇంజక్షన్ రూపంలో ఎక్కించడం, అనంతరం యువతి ఆత్మహత్యకు పాల్పడడం సమాజాన్ని కుదిపేస్తోంది. ప్రేమ, పెళ్లి పేరుతో మొదలైన పరిచయం చివరకు విషాదాంతానికి దారి తీసిన దారుణ ఘటన మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్‌లో కలకలం రేపింది.



పెళ్లికి నిరాకరించిందనే కోపంతో ప్రియుడు, ఇప్పటికే హెచ్ఐవి బాధితుడైన యువకుడు, ప్రియురాలికి బలవంతంగా

తరువాయి 2వ పేజీలో...



## ప్రేమ కోసం హత్య

### ఆరేళ్ల వివాహ జీవితంలోనే భార్యాభర్తల మధ్య విభేదాలు

- ప్రియుడితో ఐదేళ్లుగా కొనసాగుతున్న అక్రమ సంబంధం
- దోపిడీ దాడిగా నాటకం ఆడిన భార్య, ఇద్దరు సహచరులతో ప్లాన్
- కా ల్ రికార్డులు, సీసీ కెమెరాల ఆధారంగా బయటపడిన నిజం
- విచారణలో నేరాన్ని అంగీకరించిన భార్య
- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం) : : మధ్యప్రదేశ్ లోని దార్ జిల్లాలో జరిగిన ఈ ఘటన సమాజాన్ని కుదిపేసింది. భర్త నల్లగా ఉన్నాడనే కారణంతోనే అతడిని తట్టుకోలేక, తన ప్రియుడితో కలిసి భార్య కిరాతకంగా హత్య చేయించిన ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. కుటుంబ పెద్దలు సర్దిచెప్పినా, అక్రమ సంబంధం కోసం భర్తను తొలగించాలనే నిర్ణయం తీసుకోవడం కలకలం రేపుతోంది.

2లో

## క్లిక్‌లో ఖర్చు!




### బ్లింకిట్, ఇన్‌స్టామార్ట్ వినియోగం నిలిపిన పలువురు మహిళలు

- నెలలో రూ.5 వేల వరకు ఖర్చు తగ్గింపు
- చిన్న చిన్న ఆర్డర్లే భారీ వ్యయం అవుతున్నట్లు వెల్లడి
- కనీస ఆర్డర్ నిబంధనతో అదనపు ఖర్చులు
- కిరాణా షాపింగ్‌తో ఖర్చుపై నియంత్రణ
- 'ఫ్రిక్షన్‌లెస్ స్పెండింగ్' కారణంగా అనవసర కొనుగోళ్లు
- బయటకు వెళ్లడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు
- అలవాట్లు మారితే పొదుపు సాధ్యమని సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం) :

స్మార్ట్‌ఫోన్‌లో ఒక క్లిక్‌తో ఇంటి ముందే సరుకులు చేరే సౌకర్యం అందిస్తున్న క్విక్ కామర్స్ యాప్‌లు, వినియోగదారుల జీవనశైలిని పూర్తిగా మార్చేశాయి. అయితే ఈ సౌలభ్యం వెనుక దాగి ఉన్న అదనపు ఖర్చులను చాలా మంది గుర్తించలేకపోతున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## అరణ్యానికి గుడ్‌బై

- డీజీపీ ఎదుట 42 మంది మావోయిస్టుల లొంగుబాటు
- కీలక నేత కేశాలు సహా బృందం సరెండర్
- 40కు పైగా ఆయుధాలు పోలీసులకు అప్పగింత
- ఛత్తీస్‌గఢ్ కూంబింగ్ ఒత్తిడితో లొంగుబాటు
- పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చిన పోలీసులు

2లో

## దేవుడే పంపాడు

### ఎర్రవెల్లిలో కేసీఆర్, జీవన్ రెడ్డి భేటీ రాజకీయంగా చర్చనీయాంశం

- "దేవుడే పంపాడు" అంటూ భావోద్వేగానికి లోనైన జీవన్ రెడ్డి
- కేటీఆర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నేతలు
- పార్టీ బలోపేతంపై కీలక చర్చలు జరిగినట్టు సమాచారం
- జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం
- భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు ఈ భేటీ సంకేతమా?



హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం) :

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలకు దారితీసే కీలక భేటీ ఎర్రవెల్లిలో చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావును మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

2లో

# ప్రతి గడపకూ సంక్షేమ కాంతి

మొదటి పేజీ తరువాయి...

మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు.

గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేసన్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.

నాచేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 23 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రభుత్వం గత 2 సంవత్సరాలు 3 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నాచేపల్లి గ్రామంలో 2 కోట్ల 69 లక్షలతో సంక్షేమ పనులు చేపట్టామని చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్టు ఆయన వెల్లడించారు.

# క్లిక్‌లో ఖర్చు!




మొదటి పేజీ తరువాయి...

ఇటీవలి కాలంలో వేగంగా ప్రాచుర్యం పొందిన బ్లింకిట్, స్విగ్గీ ఇన్స్టామార్ట్ వంటి క్విక్ కామర్స్ యాప్‌లు వినియోగదారులకు అత్యంత సౌకర్యాన్ని అందిస్తున్నాయి. కానీ అదే సమయంలో అవి అనుకోకుండా అధిక ఖర్చులకు కారణమవుతున్నాయని ఒక మహిళ తన అనుభవం ద్వారా వెల్లడించింది. ఒక నెలపాటు ఈ యాప్‌లను పూర్తిగా వాడటం మానేసిన పలువురు మహిళలు, సుమారు రూ.4,000 నుంచి రూ.5,500 వరకు పొదుపు చేశారని తెలిపారు. వారి విశ్లేషణ ప్రకారం, సాధారణంగా చిన్న అవసరాల కోసం యాప్ ఓపెన్ చేసినప్పుడు, కనీస ఆర్డర్ నిబంధన కారణంగా అవసరానికి మించి వస్తువులు కార్ట్‌లో చేరుతున్నాయి. ఉదాహరణకు రూ.50-60 విలువైన వస్తువు కోసం ఆర్డర్ పెట్టాలనుకున్నా, కనీస పరిమితి కారణంగా రూ.200 వరకు కొనాల్సి వస్తోంది. ఈ క్రమంలో చాక్లెట్లు, స్నాక్స్, పానీయాలు వంటి అవసరం లేని వస్తువులు కూడా చేర్చబడుతున్నాయి. ఇది క్రమంగా "ఫ్రిక్షన్‌లెస్ స్పెండింగ్" అనే పరిస్థితికి దారితీస్తోంది. అంటే, డబ్బు ఖర్చవుతున్నదనే అవగాహన లేకుండా, సులభంగా చెల్లింపులు జరగడం వల్ల వినియోగదారులు అధికంగా కొనుగోళ్లు చేస్తారు. రోజువారీ చిన్న చిన్న ఆర్డర్లు నెలాఖరుకు పెద్ద మొత్తంగా మారుతున్నాయి. ఈ యాప్‌లను వాడటం మానేసిన తర్వాత, వారు సమీపంలోని కిరాణా దుకాణాలకు వెళ్లి అవసరమైన వాటినే కొనుగోలు చేయడం ప్రారంభించారు. దీంతో ఖర్చుపై పూర్తి నియంత్రణ సాధ్యమైందని వెల్లడించారు. అదనంగా, అనవసర కొనుగోళ్లు పూర్తిగా తగ్గిపోయాయని, ఇంకా ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇంటి నుంచి బయటకు వెళ్లి సరుకులు తెచ్చుకోవడం వల్ల శారీరక చలనం పెరిగి ఆరోగ్యపరంగా కూడా లాభం కలిగిందని వారు తెలిపారు.

అలాగే, రాత్రివేళల్లో లేదా అలసత్వంతో చేసే ఆకస్మిక ఆర్డర్లు కూడా తగ్గిపోయాయని, మొత్తంగా చూస్తే, సౌకర్యం కోసం వాడుతున్న క్విక్ కామర్స్ యాప్‌లు తెలియకుండానే ఖర్చును పెంచుతున్నాయని, వినియోగపు అలవాట్లలో చిన్న మార్పులు చేసుకుంటే గణనీయమైన పొదుపు సాధ్యమవుతుందని వివరాలు స్పష్టంగా చూపిస్తోంది.

# దేవుడే పంపాడు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలు ఈ భేటీకి మరింత ప్రాధాన్యతను తెచ్చాయి. శుక్రవారం ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదర స్వాగతం పలికారు. ఆయన రాక సందర్భంగా మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా ఆహ్వానించారు. నాయకుల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ భేటీ స్నేహపూర్వకంగా సాగింది. కేసీఆర్‌ను కలిసిన వెంటనే జీవన్ రెడ్డి భావోద్వేగంతో మాట్లాడుతూ, "అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని" అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అక్కడున్న నాయకులను ఆకట్టుకోవడమే కాకుండా, బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ వ్యాఖ్యలతో ఆయన పార్టీ పట్ల తన నిబద్ధత, విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలు, పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నిర్మాణాన్ని మరింత బలపరచడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు శ్రేణులను చురుకుగా మార్చడం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు పార్టీకి చేరడం లేదా సమీపంగా పనిచేయడం బీఆర్ఎస్‌కు బలాన్నిస్తుందని నాయకులు భావిస్తున్నారు. ఆయన రాజకీయ అనుభవం, ప్రజల్లో ఉన్న పరిచయం పార్టీకి మరింత మద్దతు తెచ్చిపెట్టగలదని అంచనా వేస్తున్నారు. ఈ భేటీతో బీఆర్ఎస్ లో కొత్త ఉత్సాహం నెలకొనగా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ముఖ్యంగా ప్రతిపక్ష రాజకీయాల్లో మార్పులకు ఇది సంకేతమా అనే చర్చ కూడా ప్రారంభమైంది. మొత్తంగా, ఎర్రవెల్లిలో జరిగిన ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక సమావేశంగా మాత్రమే కాకుండా, భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచే సంఘటనగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా - ఇరాన్ మధ్య

# నేడు శాంతి చర్చలు

మొదటి పేజీ తరువాయి...

మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై మౌనం వహించడం సరికాదని, ఇది అమెరికా అవలంబిస్తున్న ద్వంద్వ నీతి నిదర్శనమని నిప్పులు చెరిగింది. తాము శాంతి చర్చలకు రావాలంటే అమెరికా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికింది. ఇజ్రాయెల్ యుద్ధోన్మాదం వల్ల శాంతి చర్చలకు విఘాతం కలుగుతున్నదని పేర్కొంది. లెబనాన్ కూడా తాత్కాలిక కాల్పుల విరమణ పరిధిలోకి వస్తుందని, అక్కడ దాడులు ఆపితేనే తాము చర్చలకు వస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా, ఇరాన్ తరపున శాంతిచర్చలకు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ హాజరవుతారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు ప్రసారం అవుతున్నాయి. అయితే.. దీనిపై అధికారంగా స్పష్టతేమీ లేదు. హోర్ముజ్ జలసంధిపై తమ నియంత్రణ, నౌకల రవాణాకు టోల్ వసూలు సహా 10 డిమాండ్లను నెరవేరిస్తేనే శాంతి చర్చలకు హాజరవుతామని తేల్చిచెప్పింది. మరోవైపు, శాంతి చర్చల కోసం పాకిస్థాన్ ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేసింది. రెండు రోజులపాటు దేశంలో హైఅలెర్ట్ అమలుకానున్నది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సర్కార్ సెలవులు ప్రకటించింది. రాజధానిలోని పార్ల మెంట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతమైన రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఇరాన్ ప్రతినిధి బృందానికి రక్షణగా తన యుద్ధ విమానాలను పాకిస్థాన్ పశ్చిమాసియా వైపు పంపించింది. ఇజ్రాయెల్ నుంచి ఎదురయ్యే ముప్పును దృష్టిలో ఉంచుకుని, ఈ ఆపరేషన్ చేపట్టింది. జేఎఫ్-17 థండర్, ఎఫ్ యుద్ధ విమానాలు ప్రస్తుతం ఇరా న్ పోర్ట్ సిటీ బందర్ అబ్బాస్ గగనతలంలో గస్తీ కాస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతిచర్చల నేపథ్యంలో అమెరికన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఒక రవాణా విమానం పాకిస్థాన్‌లోని నూర్‌ఖాన్ బేస్‌కు చేరుకున్నది. ఇరాన్ విధించిన షరతులతో ఇస్లామాబాద్ చర్చలు జరుగుతాయా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# ప్రేమ కోసం హత్య

మధ్యప్రదేశ్, ఏప్రిల్ 10

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దార్ జిల్లా గోండిఖేడ గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రియాంక అనే మహిళ తన భర్త దేవకృష్ణతో కలిసి ఆరేళ్లుగా జీవిస్తోంది. అయితే మొదటి నుంచే వీరి మధ్య విభేదాలు కొనసాగుతుండేవి. భర్త నల్లగా ఉన్నాడని, తనకు సరిపోడని తరచూ గొడవలు పెట్టుకునేది. విడాకులు ఇవ్వాలని పలుమార్లు ఒత్తిడి చేసినా, రెండు కుటుంబాలు అంగీకరించకపోవడంతో సమస్య మరింత ముదిరింది. ఈ క్రమంలో ప్రియాంకకు కమలేష్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది అక్రమ సంబంధంగా మారింది. ఐదేళ్లుగా ఈ సంబంధం కొనసాగుతుండగా, భర్తకు విషయం తెలిసి ఇంట్లో గొడవలు పెరిగాయి.

తనకు నచ్చిన వ్యక్తితో జీవించాలనే ఉద్దేశంతో ప్రియాంక భర్తను తొలగించాలని కుట్ర పన్నింది. ఏప్రిల్ 8న రాత్రి కమలేష్, సురేంద్ర అనే వ్యక్తితో కలిసి దోపిడీ దొంగల వేషంలో ఇంటిపై దాడి చేశారు. ప్రియాంక సహకారంతో దేవకృష్ణపై దాడి చేసి హత్య చేశారు. అనంతరం దోపిడీ జరిగినట్టు నాటకం ఆడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే విచారణలో అనుమానాస్పద అంశాలు బయటపడటంతో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. సెల్‌ఫోన్ కాల్ రికార్డులు, సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

## కలం కౌంటర్




# ప్రేమకు ప్రతీకారం

మొదటి పేజీ తరువాయి...

హెచ్ఐవి రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్యకు పాల్పడడం విషాదాన్ని మరింత ఘోరంగా మార్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 23 ఏళ్ల యువతి ఆదిలాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న ఆమెకు కుటుంబ పరిచయంతో మనోహర్ అనే యువకుడితో నిశ్చితార్థం జరిగింది. ఇద్దరూ సమీప బంధువులే కావడంతో పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే పెళ్లికి ముందు నిర్వహించిన వైద్య పరీక్షల్లో మనోహర్‌కు హెచ్ఐవి పాజిటివ్‌గా తేలింది. ఈ విషయం తెలిసిన వెంటనే యువతి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై పెళ్లిని నిలిపివేశారు. ఈ నిర్ణయాన్ని మనోహర్ జీర్ణించుకోలేక తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు.

**పథకం ప్రకారం దారుణం**

మార్చి 11న అన్నోజిగూడ ప్రాంతంలోని యువతి ఇంటికి వెళ్లిన మనోహర్, తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. యువతి నిరాకరించడంతో ముందే సిద్ధం చేసుకున్న పథకం అమలు చేశాడు. బలవంతంగా హెచ్ఐవి పాజిటివ్ రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సమయంలో యువతిని బెదిరిస్తూ, ప్రతిఘటించినా వినిపించుకోలేదని సమాచారం.

**అసలు విషయం బయటపడిన తీరు**

ఇంజక్షన్ ఘటన అనంతరం యువతికి జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. తరచూ జ్వరం రావడంతో వైద్యులు విచారణ జరపగా, మొదట మౌనం వహించిన యువతి, తర్వాత ఒత్తిడితో జరిగిన ఘటనను వెల్లడించింది. దీంతో తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు మనోహర్‌ను అరెస్ట్ చేశారు.

**అవమానంతో ఆత్మహత్య**

ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన యువతి, మేడ్చల్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

**నిందితుడి నేపథ్యం:-**

మనోహర్ ఇప్పటికే హెచ్ఐవి బాధితుడు. అతని తండ్రి ఇదే వ్యాధితో మృతి చెందగా, తల్లికీ హెచ్ఐవి ఉందని సమాచారం. తనకు హెచ్ఐవి ఉన్న కారణంగా పెళ్లి నిరాకరించిందని భావించిన అతడు, యువతికీ అదే వ్యాధి ఉంటే తనను పెళ్లి చేసుకుంటుందనే వక్రబుద్ధితో ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు.

**పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది**

ఈ ఘటనపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

**సమాజానికి హెచ్చరిక.!**

ఈ ఘటన ప్రేమ, వివాహ బంధాల్లో పరస్పర గౌరవం, బాధ్యత ఎంత ముఖ్యమో గుర్తు చేస్తోంది. కోపం, ప్రతీకారం వంటి భావోద్వేగాలతో తీసుకునే నిర్ణయాలు అమాయకుల జీవితాలను నాశనం చేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే హెచ్ఐవి వంటి వ్యాధులపై సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు.

## కమీషన్ రాజ్యంలో

# రేవంత్!

## సీఎం పై కవిత ఘాటు విమర్శలు



హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి)

బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సంస్థల్లో భారీ స్థాయిలో అవినీతి జరుగుతోందని, దీనికి ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా బాధ్యులని ఆమె పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో టెండర్ విధానాన్ని పక్కనబెట్టి నామినేషన్ పద్ధతిలో రూ.1148 కోట్ల పనులు కాంట్రాక్టర్లకు అప్పగించడం రాష్ట్ర ఆర్థిక నియమావళికి విరుద్ధమని కవిత విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచే ఈ విధానం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తోందని ఆమె ఆరోపించారు. గ్రామ స్థాయిలోనే రూ.5 లక్షలకు పైగా పనులకు టెండర్లు పిలుస్తుంటే, హెచ్ఎండీఏ పరిధిలో వేల కోట్ల పనులను నామినేషన్ ద్వారా ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నారు. టెండర్లు పిలిస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని, అవినీతి తగ్గుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ అభివృద్ధి పేరిట హెచ్ఎండీఏ పరిధిలో రూ.35 వేల కోట్ల విలువైన ప్లాట్లు విక్రయించినప్పటికీ, ఆ నిధులు నగరాభివృద్ధికి వినియోగం కాలేదని కవిత ఆరోపించారు. అవుటర్ రింగ్ రోడ్ నిర్వహణలో కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ప్రమాదాలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రియల్ ఎస్టేట్ సంస్థలను బెదిరించి స్క్వేర్ ఫీట్‌కు రూ.150 వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఈ చర్యలు వెంటనే ఆపాలని హెచ్చరించారు. లేదంటే అవినీతి వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అందజేస్తామని స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మత్తుల విషయంలో కూడా ప్రభుత్వం కమిషన్ల కోసమే చర్యలు చేపడుతోందని, ప్రాజెక్ట్ వైఫల్యాన్ని దాచిపెట్టేందుకు రైతులను నష్టపరిచారని కవిత ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో పాత జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడం మోసమని, 2027 జనాభా లెక్కల తర్వాత అమలు చేస్తేనే బీసీ మహిళలకున్యాయం జరుగుతుందని అన్నారు.

బీజేపీ బీసీల పట్ల వ్యతిరేక ధోరణిని మళ్లీ ప్రదర్శిస్తోందని విమర్శించారు. మొత్తంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో నామినేషన్ విధానాన్ని రద్దు చేసి పారదర్శకమైన టెండర్ విధానాన్ని అమలు చేయాలని, హైదరాబాద్ అభివృద్ధి పేరుతో అవినీతి ఆగాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అరణ్యానికి గుడ్‌బై

- డీజీపీ ఎదుట 42 మంది మావోయిస్టుల లొంగుబాటు
- కీలక నేత కేశాలు సహా బృందం సరెండర్
- 40కు పైగా ఆయుధాలు పోలీసులకు అప్పగింత
- ఛత్తీస్‌గఢ్ కూంబింగ్ ఒత్తిడితో లొంగుబాటు
- పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చిన పోలీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 10:

తెలంగాణలో భద్రతా దళాల కఠిన చర్యలకు మరో కీలక ఫలితం లభించింది. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సంఘటనతో అరణ్య ప్రాంతాల్లో మావోయిస్టు చలనం క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్టు స్పష్టమవుతోంది. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి నాయకుడు కేశాలు ఉండటం ప్రత్యేకంగా గుర్తించదగ్గ విషయం. ఆయనతో పాటు ఇతర కీలక సభ్యులు కూడా లొంగిపోవడంతో మావోయిస్టు కార్యకలాపాలకు గట్టి దెబ్బ తగిలినట్టు భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. మొత్తం 40కు పైగా తుపాకులు, పేలుడు సామగ్రి వంటి ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లను తీవ్రతరం చేయడంతో మావోయిస్టులపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందినవారే తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కేవలం ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందిన వ్యక్తి కావడం గమనార్హం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం పునరావాస పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఆయుధాలను వదిలి సామాన్య జీవితంలోకి రావాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భద్రతా నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇటీవలి కాలంలో మావోయిస్టులపై కొనసాగుతున్న కఠిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పునరావాస విధానాలు కలిసి ఈ మార్పుకు కారణమయ్యాయి. మరింత మంది మావోయిస్టులు కూడా భవిష్యత్తులో లొంగిపోవచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ లొంగుబాటు ఘటన తెలంగాణలో శాంతి భద్రతల పరిరక్షణకు కీలక ముందడుగుగా భావించబడుతోంది.

# రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం) రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కోరుట్ల, మెట్ పల్లి మార్కెట్ కమిటీ సెంటర్లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రైతులు తమ పంటను సంబంధిత కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర వద్ద అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం తగిన మద్దతు ధర 2400 రూపాయలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని, మధ్యవర్తులు లేకుండా నేరుగా తమ పంటను విక్రయించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం మా ప్రాధాన్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, రైతులకు లాభదాయకమైన విధానాలను అమలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక



వసతులు కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకున్నామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాల ని తెలిపారు. తూకం, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా నిర్వహించి, రైతులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను శుభ్రంగా, తేమ శాతం ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, తహసీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం)

పట్టణంలోని 11 వార్డు, వెంకట్రావుపేట ఏ డబ్ల్యూ సి సెంటర్ లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వెల్లుల్ల సెక్టార్ సూపర్వైజర్ షమీమ్ సుల్తాన విద్యార్థులకు స్క్రీన్ సిస్టమ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షమీమ్ మాట్లాడుతూ పిల్లల్ని మొబైల్ స్క్రీన్ కి దూరంగా ఉంచడంపై పేరెంట్స్ కి అవగాహనా కల్పించారు. మొబైల్ ఫోన్ చూపిస్తూ పిల్లలకు ఆహారం పెట్టవద్దని, రామాయణం, మహాభారతం లాంటి కథలు చెప్తూ పిల్లలకు అన్నం తినిపించాలన్నారు.పిల్లలకు బాల్యం నుండే మంచి అలవాట్లు నేర్పించాలని, నానమ్మ అమ్మమ్మలతో పోషణ కథలు చెప్పించాలరు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ నిర్వాహకురాలు కోల పావని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

### - జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవార్చుకోవాలి

### - ఆరోగ్య సంరక్షణకు యోగ ఎంతో అవసరం



జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం) ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఉదయం యోగా భవన్‌లో యోగా ప్రదర్శన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జిల్లా వైద్యాధికారి సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో హోమియోపతి, ఆయుర్వేదం, ఇతర ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు,ఔషధాలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా అలవార్చుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యమని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత, వివిధ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో పౌష్టికాహారంపై అవగాహన

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం) కొనరావుపేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్ -3లో పిల్లల పౌష్టిక ఆహారం గురించి పిల్లల తల్లి తండ్రులకు



అవగాహన సదస్సులు నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ శ్వేత, అంగన్వాడీ టీచర్లు అంటె రమాదేవి, చిలుకమారు సుజాత, జక్కని స్వప్న, పిల్లలకు పౌష్టిక ఆహారం, విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారు గంగారెడ్డి పాల్గొని అంగన్వాడీ టీచర్లను పిల్లల పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి,వార్డ్ మెంబర్ సంగర్తి సాయిలు, కారోబార్ శ్రీనివాస్, పిల్లల తల్లితండ్రులు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ పర్యావరణ హితం

### - కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ డి.మనోహర్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం) ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇంటి పైకప్పు మీద సోలార్ ఫలకలు బిగించుకొని పర్యావరణానికి అనుకూలమైన హరిత ఇంధన ఉత్పత్తి చేయాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా రెడ్కో మేనేజర్ డి.మనోహర్ తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. 1కిలోవాట్ కు 30 వేలు, 2 కిలో వాట్లకు 60 వేలు, 3కిలో వాట్లు అంతకు పైన 78 వేల సబ్సిడీ పొందవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్తున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఒక కోటి ఇండ్లపై సోలార్ ఫలకల బిగింపు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారని అన్నారు. పీఎం సూర్యఘర్ ప్రచార రథం ద్వారా మెటుపల్లిలో విద్యుత్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వినియోగదారులకు సోలార్ ఎనర్జీ పై విస్తృత అవగాహన కల్పించారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 2554 మంది లబ్ధిదారులు 8896 కిలోవాట్ల సోలార్ ఫలకలు బిగించుకున్నందుకు గాను రూ. 17.43కోట్ల సబ్సిడీ వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెటుపల్లి ఏడీఈ రవి, ఏఈలు అజయ్, ప్రవంత్, లైన్ ఇన్స్పెక్టర్లు సురేష్, హరిప్రసాద్, రవీందర్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా కలం)

జగ్గసాగర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ తో పాటు రైతులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల సాయగౌడ్ వినతిపత్రం అందజేశారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు వలన జగ్గసాగర్ పరిసర 11 గ్రామాల రైతులకు సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొనుగోలు ఏర్పాటు కోసం మార్కెఫెడ్ అధికారులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, సర్వారెడ్డి, రాజారెడ్డి, నరసయ్య రైతులు ఉన్నారు.

## మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి)

వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని డిఆర్డిఓ రఘువరన్ క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి, భర్తీ పూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ రఘువరన్ పరిశీలించారు. అనంతరం ఇబ్రహీంపట్నం లో నిర్మాణంలో ఉన్న ఎంపీవో బిల్డింగును, నర్సరీ పనులను పర్యవేక్షించారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ, క్షేత్ర సహాయలచే సమావేశం నిర్వహించి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో 100 మంది లేబర్ పనిచేయాలని దానికి అనుగుణంగా పనులు నిర్వహణ చేపట్టాలని సూచించారు. కూలీలు పనిచేసే చోట వసతులను కల్పించాలని నర్సరీ పనులు పూర్తిస్థాయిలో వచ్చే సంవత్సరం మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని కోరారు. ఎవరైతే లక్ష్యానికి అనుగుణంగా చేరువ కారు వారిపై క్షేత్ర సహాయలపై సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. అనంతరం వార్డ్ మెంబర్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ కొమురయ్య, ఏపీఎం శంకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం డి సి ఎం ఎస్ ల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి ,ఎండపల్లి మండలంలో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు.ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాల్లో



మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ తహసీల్దార్ మజీద్, , పీఏసీ ఎస్ చైర్మన్ భీమా సంతోష్,పురపాలి రాజి రెడ్డి , పార్టీ మండల అధ్యక్షుడు ముస్కూ నిశాంత్ రెడ్డి, సర్పంచ్ నల్ల నీరజ, కాసారపు అరవింద్ గౌడ్,ఆకుల సుమన్ గౌడ్,చిర్ర గంగాధర్,నేరెళ్ళ మహేష్,గంగన్న, వెంకటేష్ గౌడ్,శ్రీధర్, పీఏసీ ఎస్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించే యువకులు తస్మాత్ జాగ్రత్త

### - యువకులు గంజాయిని సేవించ వద్దన్న ఎస్ఐ జ నవీన్ కుమార్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 : ( ప్రజా కలం ప్రతినిధి )

ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో అదే గ్రామానికి చెందిన పిట్ల సాయి అనే వ్యక్తి ఒక కేసు నమోదు కాగా అతని కోసం ఇబ్రహీంపట్నం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి అతని పట్టుకోగా అతను మద్యం మత్తు లో ఉన్నట్లుగా అనుమానం వచ్చిన ఇబ్రహీంపట్నం పోలీసులు అదుపులోకి తీసుకొని ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యం లో తన సిబ్బందితో నూతన సాంకేతిక విధానంతో యూరిన్ టెస్ట్ చేయించగా అతను గంజాయి సేవించినట్లుగా సానుకూల ఫలితాలు రాగా అతనిపై కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పెట్టగా అతని ప్రవర్తన మార్పు కొరకై డి అడిక్షన్ సెంటర్ కరీంనగర్ కు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి లో ఎవరైనా గంజాయి లేదా డ్రగ్స్ సేవించినట్లు అనుమానం వస్తే నూతన సాంకేతిక విధానం తో టెస్ట్ చేసి డి అడిక్షన్ సెంటర్ కు తరలిస్తామని హెచ్చ రించారు. గంజాయి తీసుకున్న వ్యక్తుల ప్రవర్తన మారేటట్లు చేస్తామని ఎస్ఐ నవీన్ కుమార్ వివరించారు.





# పేద ప్రజలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - నందిమేడారంలో రూ.5.75 కోట్లతో ఆసుపత్రి భవనం ప్రారంభించిన మంత్రి

ధర్మారం,ఏప్రిల్10: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పేద ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలో 575 లక్షల తో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది మానవునికి అత్యంత ప్రాముఖ్యమైందని,గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా,వారి ఇంటి వద్దనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.నంది మేడారం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడానికి ముందు తాను ఎన్నోసార్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి ఆసుపత్రికి సంబంధించిన పరికరాలు,నిధులు, వైద్య సిబ్బంది గురించి ప్రతిపాదనలు అందించిన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు.సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఎప్పటికప్పుడు పరిశుభ్రత,నాణ్యమైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని,ధర్మారం మండలానికి అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన ప్రతిపాదనలు అందించాలని,నిధులు మంజూరు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి అన్నారు. నందిమేడారం పరిసర ప్రాంత ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ఆసుపత్రి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన స్థలదాత కీర్తిశేషులు మురళీధర్ రావుకు వారి కుటుంబ సభ్యులకు,భవన నిర్మాణం కొరకు పనిచేసిన అధికారులకు, ఇంజనీర్లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.





**ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, సరిపడా మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం లో రాజీ పడబోమని, నందిమేడారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్,వైస్ చైర్మన్ లింగయ్య, సర్పంచ్ వీర్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ప్రమోద్ కుమార్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్,ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాల్లో శుక్రవారం భూముల రీ-సర్వేకు సంబంధించిన అవగాహన సదస్సు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్ లత, మెట్ పెల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, సర్వే ల భూమి కొలతల అధికారి, ఈ గ్రామ సభకు హాజరైయ్యారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిధిలో వున్నా సర్వే అండ్ బౌండరి యాక్ట్ 1923 గురించి సర్వే కార్యక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి గ్రామ సభలో కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాల రైతులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్, సర్వే అండ్ భూమి కొలతల అధికారి, ఆర్ ఐ లు సర్వేయర్లు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు



ప్రజా కలం

శనివారం, ఏప్రిల్ 11, 2026

## మతమా... విశ్వాసమా....

దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తున్న శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశంపై సుప్రీంకోర్టులో కీలక విచారణ కొనసాగుతోంది.'శబరిమలలో స్త్రీల ప్రవేశం' అంశంపై జరుగుతున్న విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని పేర్కొంది.న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదు. కాబట్టి న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవు' అన్న కేంద్ర ప్రభుత్వ వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసిందిసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం శబరిమల కేసును విచారణ చేస్తోంది. ఈ ధర్మాసనంలో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ విచారణ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ధర్మాసనంలో జస్టిస్‌లు బీవీ నాగరత్నం, ఎంఎం సుందరేష్, అహసానుద్దీన్ అమానుల్లా సహా తొమ్మిది మంది న్యాయమూర్తులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు బలంగా వినిపించారు. శబరిమల ఆలయానికి సంబంధించి మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలు పూర్తిగా మతపరమైన విశ్వాసాలకు సంబంధించినవని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 25వ అధికరణం కల్పించిన మత స్వేచ్ఛను ప్రస్తావిస్తూ మతపరమైన ఆచారాలు ప్రజలకు భావాలకు, నైతికత, ఆరోగ్యం, వంటి అంశాలకు భంగం కలిగించినప్పుడు మాత్రమే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలని ఆయన వాదించారు. మతపరమైన గ్రంథాలను అర్థం చేసుకోవడం, అవి ఏవీ నిర్దేశిస్తున్నయో నిర్ణయించడం న్యాయసమీక్ష పరిధిలోకి రాదని, దీనికి ఆధ్యాత్మిక మతపరమైన ఆచారం అనేది నిర్ణయించడానికి న్యాయస్థానాలు ప్రయత్నించడం సరైనది కాదని ఆయన వాదించారు. కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, "ఒక ఆచారం మూఢనమ్మకమని కోర్టు ఎలా నిర్ణయిస్తుంది? ఒక వేళ అది మూఢనమ్మకమని భావించినప్పటికీ, దానిని నిర్ధరించాల్సింది కోర్టు కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(2)(బి) ప్రకారం చట్టసభలు (లెజిస్లేచర్) మాత్రమే సంస్కరణ (రిఫార్మ్ లా) చట్టాలను తీసుకురావాల్సి ఉంటుంది. ఎలా అంటే, ఒక నిర్దిష్ట ఆచారం మూఢనమ్మకం అని, దానికి సంస్కరణ అవసరమని శాసనసభలు చెప్పవచ్చు. చేతబడి లాంటి ఆచారాలను నిరోధించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు.2018 నాటి శబరిమల తీర్పులో మహిళల ప్రవేశానికి అస్పృశ్యత కిందకు వస్తుందని అప్పటి ధర్మాసనం చేసిన వ్యాఖ్యలపై తుషార్ మొహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ, ఒక మహిళను నెలలో మూడు రోజులు అంటరాని వ్యక్తిగా చూసి, నాలుగో రోజు ఆమె అస్పృశ్యురాలు కాదని చెప్పడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. అయితే మెహతా దీనికి సమాధానం ఇస్తూ శబరిమల విషయంలో ఆంక్షలు కేవలం వయసు ఆధారంగానే ఉన్నాయని, ఇది రుతక్రమంతో ముడిపడి లేదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఇతర అయ్యప్పస్వామి దేవాలయాల్లో ఇన్ని వయసుల మహిళలకు ప్రవేశం ఉందని, శబరిమల విషయంలో ఉన్న ఆంక్షలు ఒక ప్రత్యేక సందర్భం అని ఆయన వివరించారు. ఒక వేళ ఏదైనా అశాస్త్రీయమైన ఆచారం ఉంటే, దానిని పరిష్కరించే బాధ్యత శాసనసభలకే ఉంటుందని కేంద్రం వాదించింది. దీనిపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, న్యాయస్థానాలు సైన్స్ రంగంలో నిపుణులు కాకపోయినప్పటికీ, ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం నిపుణులు అభిప్రాయాలను సమీక్షించే అధికారం కోర్టులకు ఉంటుందని పేర్కొన్నారు. ఒక సామాజిక రుగ్మతను మతపరమైన ఆచారంగా ముద్రవేసినప్పుడు అది నిజంగా మతపరమైన అచారామా లేక సామాజిక దురాచారమా అని చెప్పే హక్కు కోర్టుకు ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతీయ సమాజం మహిళలను ఎప్పుడూ గౌరప్రదమైన స్థానంలో ఉంచిందని, మనం దేవతలను పూజిస్తామని మెహతా ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రపతి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వరకు మహిళలు అత్యున్నత పదవులను అలంకరించారని, కాబట్టి ఇక్కడ పితృస్వామ్య భావజాలాన్ని ఆపాదించవద్దని ఆయన కోరారు. 2018 సెప్టెంబర్?లో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీతో శబరిమల ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. మహిళ ప్రవేశంపై నిషేధం ఉండడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంది. ఆ తర్వాత 2019 నవంబర్ 14న అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది.ఈ విచారణలో సుప్రీంకోర్టు కేవలం శబరిమల తీర్పు మెరిట్‌లను మాత్రమే కాకుండా, మతపరమైన స్థలాల్లో మహిళలపై వివక్షకు సంబంధించి రూపొందించిన ఏడు కీలక ప్రశ్నలపై దృష్టి సారిస్తామని స్పష్టం చేసింది.

# అల్లుడిని హత్య చేసిన మామకు జీవిత ఖైదు




పెద్దపల్లి,ఏప్రిల్10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కుటుంబ కలహాలు మరియు అనుమానంతో అల్లుడిని దారుణంగా హతమార్చిన వ్యక్తికి పెద్దపల్లి జిల్లా కోర్టు జీవితకాల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలను రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించిన వివరాలప్రకారం..పెద్దపల్లి జిల్లా కాచాపూర్ గ్రామానికి చెందిన జాడి కనకయ్య (65)తన భార్య మరియు అల్లుడైన జేజేల చేత్తయ్య అలియాస్ అశోక్ మధ్య అక్రమ సంబంధం ఉందనే అనుమానాన్ని పెంచుకున్నాడు.ఈ క్రమంలో అల్లుడిని వదిలించుకోవాలని పథకం పన్నిన కనకయ్య,2024 ఆగస్టు 18న ఉదయం తన ఇంటికి పని మీద వచ్చిన అశోక్‌తో గొడవకు దిగాడు.తీవ్ర ఆగ్రహంతో తన వద్ద ఉన్న ఇనుప రాడ్డు మరియు బండరాయితో అల్లుడి తలపై బలంగా కొట్టడంతో అశోక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఘటనా స్థలానికి బంధువులు చేరుకునేలోపే నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు.మృతుడి కుమార్తె జేజేల శారదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్ కేసు నమోదు చేయగా,సుల్తానాబాద్ సీఐ జి.సుబ్బారెడ్డి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శ్రీమతి కె.సునీత ఈ కేసును విచారించి,సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడు కనకయ్యను దోషిగా నిర్ధారిస్తూ జీవిత ఖైదుతో పాటు 2వేల జరిమానా విధించారు.ఈ కేసులో నేరాన్ని నిరూపించడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి కీలక పాత్ర పోషించగా, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డీసీపీ బి.రాంరెడ్డి,ఏసీపీ జి.కృష్ణ,సీఐ జి. సుబ్బారెడ్డి,జూలపల్లి ఎస్సై సనత్ కుమార్, కోర్టు కానిస్టేబుళ్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.

# ఆయుష్ వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆయుర్వేద,యునాని,హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో,యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని,జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని,ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు,వైద్యులు,వైద్య సిబ్బంది



అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని,ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్.ప్రమోద్ కుమార్,జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆయుష్ వైద్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

### టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ - ముమ్మరంగా టీఎన్జీఓ సభ్యత్వ నమోదు



పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఉద్యోగుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్న టీఎన్జీఓ సంఘాన్ని బలోపేతం చేయాలని,ప్రతి నాన్–గెజిటెడ్ ఉద్యోగి సభ్యత్వం పొంది ప్రశ్నించే గొంతుకగా మారాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ పిలుపునిచ్చారు.2026 సంవత్సరానికి గాను జిల్లా టీఎన్జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ముఖ్యంగా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్,మిషన్ భగీరథ,వెటరినరీ డిపార్ట్మెంట్,జిల్లా విద్యాధికారి కార్యాలయం,ఇరిగేషన్ డివిజన్ కార్యాలయాల్లో బొంకూరి శంకర్ స్వయంగా పర్యటించి సభ్యత్వ నమోదును పర్యవేక్షించారు.ఆయా విభాగాల్లోని నాన్–గెజిటెడ్ ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని రూ.200 చెల్లించి తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ 80 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన టీఎన్జీఓ సంఘం ఎల్లప్పుడూ ప్రాథమిక సభ్యుని సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు.హక్కుల సాధనలో భాగస్వాములు కావడమేకాకుండా,రాబోయే జిల్లా టీఎన్జీఓ ఎన్నికల్లో క్రియాశీలకంగా పాల్గొని ఉద్యోగుల పక్షాన నిలిచే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.సభ్యత్వ నమోదుకు సహకరించిన జిల్లా విద్యాధికారి,వెటరినరీ అధికారి,మిషన్ భగీరథ డీఏఓ మరియు ఇరిగేషన్ అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం నాన్–గెజిటెడ్ ఉద్యోగులకు సభ్యత్వ రసీదులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా బాధ్యులు కొమురయ్య,పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి,కార్యదర్శి ప్రవీణ్,నాయకులు ప్రేమ్ సాగర్,పురుషోత్తం రెడ్డి,వెంకటేశం,హరీష్,సంగీత,మోహన్, అనిత,రాకేష్, సౌమ్య, సాధిక్,సురేందర్,శ్రీధర్,అమృత, స్నేహ,ఉమ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### - ఉప మండల అధ్యక్షులు ముకుంద రాజన్న
### - ఈ నెల 14న హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంగడి బజారులో ఈ నెల14న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని హిందూ బాంధవులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి కమాన్‌పూర్ ఉప మండల అధ్యక్షులు ముకుంద రాజన్న కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి, సమైక్యపరిచే దృఢ సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.హిందువుల్లో ఐక్యతా భావం పెంపొందించడం, స్వధర్మం పట్ల అంకితభావం,ఏకాత్మ భావన మరియు సేవా గుణాన్ని వికసింపజేయడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విష్ణుసేవానంద గిరి స్వామి,తారా బాయి,సామల కిరణ్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.మండలంలోని హిందూ బాంధవులందరూ తమ కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు హిందూ ఉత్సవ సమితి సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెల్గటూర్ మండల మాజీ జెడ్ పి టీసి
# గంగుల అశోక్ ను పరామర్శ
### - పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ : 10 ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల మాజీ జెడ్పీటీసీ, బీఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు పైడిపెల్లి గ్రామానికి చెందిన గంగుల అశోక్ హాస్పిటల్ నుండి ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గంగుల అశోక్ ను పరామర్శించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గంగుల అశోక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ ఉప కేంద్రాల లో మరమ్మతుల దృశ్యా
# విద్యుత్ కు అంతరాయం
### - రాజారాంపల్లి సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య రైతులకు విజ్ఞప్తి



ఎండపల్లి, ఏప్రిల్ 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో రెండవ శనివారం రోజున కొత్తపేట, ఎండపల్లి విద్యుత్ ఉప కేంద్రాల లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేయబడును కొత్తపేట, అంబర్పేట, పడకల్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడును ఎండపల్లి లో మధ్యాహ్నం 01 : 00 నుండీ సాయత్రం 06:00 గంటల వరకూ సరఫరా నిలిపివేయబడును కావున రైతులు గ్రామాల విద్యుత్ వినియోగ దారులు ఇట్టి విద్యుత్ అంత రాయానికి సహకరించ గలరని రాజారాంపల్లి సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

### అదనపు కలెక్టర్ డి.వేణు - పెద్దపల్లి కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం



పెద్దపల్లి,ఏప్రిల్10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెరుగుతున్న ఎండల దృష్ట్యా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.?శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు.?ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకూడదని సూచించారు.ఈ చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండెకరాల మక్కా పంట దగ్ధం

తానూర్, ఏప్రిల్ 10(ప్రజా కలం): నిర్మల్ జిల్లా తానూర్ మండలం దాగం గ్రామంలో విషాదం నెలకొంది, గ్రామానికి చెందిన రైతు సుధాకర్ పాటిల్‌కు చెందిన రెండు ఎకరాల మొక్కజోన్న పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలి బూడిదైంది, ?పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అవి పంటకు వ్యాపించాయి, ఈ ప్రమాదంలో సుమారు రూ, 2 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితుడు కన్నీరుమున్నీరయ్యారు, ఏడాది కాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో ఆ రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది, సమాచారం అందుకున్న వ్యవసాయ శాఖ ఏఈఓ సయ్యద్ సిరాజ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు,పంట నష్టానికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపి, బాధితుడికి ప్రభుత్వం నుండి తగిన పరిహారం అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.





# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 3..
# మైనర్ డ్రైవింగ్ కేసులు 11..



ఎండపల్లి, ధర్మపురి ఏప్రిల్ 10 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో శుక్రవారం రోజున అరైవ్, అలైవ్ కార్యక్రమం లో భాగంగా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధి లోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్మపురి ఎస్సై ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మైనర్‌లు వాహనాలు నడుపు తున్న వారు, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపు తున్నవారు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. అదేవిధంగా, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుప కూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని, దాని వల్ల వారికి ఇతరులకు ప్రమాదం జరిగే అవ కాశాలు ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేసవి సెలవుల సమయం లో పిల్లలు ఖాళీగా ఉండే అవకాశం ఉన్నందున వారికి వాహనాలు ఇవ్వకుండా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వ హించారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు-3 మైనర్ డ్రైవింగ్ కేసులు--11 కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

**- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**
**- ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**- పలువురిపై కేసులు నమోదు**



పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి) గోదావరిఖని పట్టణంలో రోడ్డు భద్రతను పెంపొందించడం మరియు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు,కీలక జంక్షన్లు మరియు రద్దీ ప్రాంతాలలోఈ తనిఖీలు చేపట్టారు.బ్రీత్ అనలైజర్‌పరికరాలద్వారా వాహనదారులను పరీక్షించి,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా-వన్ టౌన్ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించా రు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని, బాధ్యతా యుతంగా వ్యవహరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

### శ్రీ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో పాల్గొని
## విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, ఏప్రిల్ 10( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని నేడు (శనివారం) నిర్వహించు జ్యోతిబా పూలే



జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు (శనివారం) ఉదయం గం.9-00 లకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలంకరణ నిర్వహించనున్నట్లు, ఇట్టి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

### మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం కాంగ్రెస్ నాయకుడు హాఫీజుద్దీన్

పాలేరు ఏప్రిల్ 10( ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మొహమ్మద్ హాఫీజుద్దీన్ , ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి, తమ నియామకంపై మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపిన హాఫీజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ కార్యక్రమాలు మరింత శక్తివంతంగా నడపనున్నట్లు పేర్కొన్నారు.



# విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం

**- ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు**

పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెల్లోజు రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణలు చేసుకున్న చరిత్ర విశ్వబ్రాహ్మణులదని,కానీ గత పాలకులు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూసి మోసం చేశారని మండిపడ్డారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని,అయితే అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా తమ ప్రధాన డిమాండ్ అయిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వకపోవడం విచారకరమన్నారు.తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి,నిధులు కేటాయించడంతో పాటు పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు.అనంతరం సంఘం బలోపేతంపై మాట్లాడుతూ 2021నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎర్రోజు భిక్షపతి ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో,రాష్ట్రంలోని 26 జిల్లాల



అధ్యక్షులు,మండల కమిటీల సిఫార్సు మేరకు ఆయనను తిరిగి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.కొత్తగా ఎన్నికలు నిర్వహించే వరకు ప్రస్తుత జిల్లా,మండల కమిటీలే యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి,రాస్తారోకోలు వంటి ఉధృత పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.విశ్వకర్మలందరూ విభేదాలు పక్కనపెట్టి,ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి,పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్,జిల్లా,మండల కమిటీల ప్రతినిధులు అబ్బోజు కోటయ్య,నూతి రవీంద్ర చారి,ఎర్రోజు వీరస్వామి,అక్కనపల్లి కుమార్ తోపాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో ఇసుక మాఫియాకు చెక్

**- జిల్లాలో ఇసుక దందా పై విస్తృత తనిఖీలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు**
**-ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము**
**- ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతాం - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక**

నిర్మల్ ఏప్రిల్ 10 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది.గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అక్రమ నిల్వలను పూర్తిగా అరికట్టేందుకు అత్యంత కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత వారం రోజులుగా జిల్లాలోని సారంగపూర్, లోకేశ్వరం, బాసర, భైంసా,భైంసా రూరల్, లక్ష్మణచందా మండలాల పరిధిలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా రైడ్లు నిర్వహించి, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటూ, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అక్రమంగా ఇసుకను నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా భైంసా పట్టణ ప్రాంతంలో అక్రమ ఇసుక కుప్పల మీద భైంసా ఇన్స్పెక్టర్ భైంసా తహసీల్దారు కి లేఖ రాసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సారంగాపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 ట్రాక్టర్ల ఇసుక డంప్ తో పాటు ఇసుక జేసిబి సీజ్ చేసి, కేసు పెట్టడం జరిగింది.వీటితో పాటు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పరంగా 2 కేసులు,లోకేశ్వరం పరిధిలో 13 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేయడం జరిగింది.బాసర మండల పరిధి లో 2 కేసులు నమోదు చేసి,50 టన్నుల ఇసుక,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 టిప్పర్ వాహనాలను,2 మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది.



ఇసుక స్మగ్లింగ్‌ను అలవాటుగా చేసుకున్న హాబిచువల్ నేరస్థులపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, జిల్లాలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఇప్పటికే పలువురు అనుమానితులపై డేటా సేకరణ, వారి గత చరిత్ర విశ్లేషణ జరుగుతుండగా, అవసరమైన సందర్భాల్లో కఠిన నిర్బంధ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, మాట్లాడుతూ "ఇసుక అక్రమ రవాణాను నిర్మల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తుంది. నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం, భూగర్భ జలాల స్థాయి పడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నాము," అని స్పష్టం చేశారు.అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని, అవసరమైతే వారి పై పీడీ యాక్ట్ కింద నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు.

# న్యాయమూర్తుల నిజనిర్ధారణ కమిటీ నిర్ధారించిన నిజం



ఖమ్మం ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం శుక్రవారం హైకోర్టు అడ్వకేట్ శ్రావణ్ అధ్యక్షతన నిజనిర్ధారణ కమిటీ రిపోర్టును విడుదల చేయటం జరిగినది. నిజనిర్ధారణ కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన భూమిలో నిర్మించుకున్న పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చిన విషయం తెలిసినదే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు జాగృతి సంస్థలు అత్యంత భారీ ధర్నాను మరియు అమర నిరాహార దీక్షల ఫలితంగా కుల్చిన ప్రాంతంలోనే 311 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ స్కీము, వంద మందిని వారి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయడం జరిగినది. దీనిలో భాగంగా అసలు భూదాన భూమి ఎంత ప్రభుత్వం కూల్చిన ఇల్లు ఎన్ని ఎందుకు కొందరిని అనర్హులుగా చేసిందో తెలుసుకునేందుకు బీసీ ఎస్టీ జేఏసీ జాగృతి సంస్థల ఆధ్వర్యంలో రిటైర్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో ఒక నిజారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఆ కమిటీ బాధితులతో కలెక్టర్లతో న్యాయస్థానాల జడ్జిమెంట్ ను పరిశీలించి శుక్రవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఒక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ కి పంపించడం జరిగినది . 730 ఇళ్లను ప్రభుత్వం కూల్చిందని ఆ 730 మంది అర్హులే అని అందులో ఉద్యోగస్తులు పదుల సంఖ్యలో కూడా లేరని అలాంటి ఉద్యోగస్తులను తొలగించి 730 ఇళ్లను నిర్మించాలని . ప్రభుత్వ సొంత డబ్బులతోనే ఈ నిర్మాణం చేపట్టాలని నిర్ధారించడం జరిగినది . 62 ఎకరాల భూదాన విషయంలో ప్రభుత్వం 30 ఎకరాలయ భూదాన భూమి అనడంలో వారు ఒక పని ద్వారానే చూసి మాట్లాడుతున్నారు . కొన్ని పానీలలో 62 ఎకరాల 7 గుంటలు చూపిస్తున్నప్పటికీ 30 ఎకరాలలో మరో కొందరి పట్టా పేర్లు వస్తున్నాయి . ఈ 30 ఎకరాల అంశములో తక్షణమే కలెక్టర్ ప్రెస్ మీట్ పెట్టి ఈ యొక్క పానీలను ప్రజలకు చూపించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

మిగతా 30 ఎకరాల భూదాన భూమి విషయంలో న్యాయస్థానాలని ఆశ్రయిస్తాము. తక్షణమే కూర్చున్న ప్రతి ఇల్లును మీరు నిర్మించాలని వారికి తక్షణ సాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని నిజనిర్ధారణ కమిటీ ప్రభుత్వాన్ని కలెక్టర్ ని డిమాండ్ చేస్తుంది . లేనియెడల అన్ని శక్తులతో ఉద్యమరూపాన్ని సృష్టిస్తామని తెలియజేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు విటల్ , హైకోర్టు అడ్వకేట్ సుంకర నరేష్ , మరో అడ్వకేట్ నూర్జాన్ బేగం , పి వై ఎల్ నాయకురాలు మరియు బీసీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు, తదిరులు పాల్గొన్నారు .

# అక్రిడిటేషన్ దరఖాస్తుల్లో సవరణకు అవకాశం ఇవ్వాలి: కలెక్టర్‌కు వినతి

నిర్మల్ ఏప్రిల్10 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే సమయంలో జర్నలిస్టులు తమ పేర్లు, ఇతర వివరాలను నమోదు చేయడంలో లేదా పత్రాలను అప్‌లోడ్ చేయడంలో కొన్ని చిన్నపాటి



పొరపాట్లు దొర్లుతున్నాయని, అయితే ఒకసారి దరఖాస్తును 'సబ్మిట్' చేసిన తర్వాత వాటిని సరిదిద్దుకోవడానికి పోర్టల్‌లో ఎటువంటి 'ఎడిట్' ఆప్షన్ లేకపోవడం జర్నలిస్టులకు ఇబ్బందిగా మారిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కేవలం చిన్నపాటి క్లరికల్ తప్పుల వల్ల అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని, దీనివల్ల వందలాది మంది జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు వివరించారు. ఈ విషయాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, పోర్టల్‌లో దరఖాస్తులను ఎడిట్ లేదా రివ్యూ చేసుకునే సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తవుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ యూనిట్ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల చావులకు ప్రభుత్వమే బాధ్యత

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



పెద్దపల్లి,ఏప్రిల్ 10:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోల్పోయి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న ఓడేడ్ గ్రామ యువకుడు మారెల్లి శ్రవణ్ మరణం అత్యంత బాధాకరమని,ఈ ఘటనతోనైనా దుద్దిళ్ల కుటుంబం కళ్లు తెరవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హితవు పలికారు.శుక్రవారం ఓడేడ్‌లో జరిగిన శ్రవణ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన,మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ ఏటా రెండు లక్షల ఉద్యోగాలిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడిచినా,కనీసం రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల చావులకు ప్రభుత్వం కారణమవుతోందని ఆరోపించారు.మంత్రి శ్రీధర్ బాబు కుటుంబానికి స్వయంగా పది ఐటీ కంపెనీలు ఉన్నా,మంథని లేదా కాటారంలో ఒక్క కంపెనీని కూడా ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.40 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నందుకే,రాష్ట్ర ప్రజలను సైతం వంచించేలా మేనిఫెస్టో రాసేందుకు శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి ఇచ్చిందని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి,కేవలం రాహుల్ గాంధీకి నిధులు చేరవేయడానికే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.శ్రవణ్ మరణం ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిదర్శనమని,ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ప్రజలను చైతన్యపరిచి ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## తాడిచెర్ల కార్యదర్శికి మాతృవియోగం

**- అంత్యక్రియల్లో పాల్గొన్న తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు...**

మల్హర్, ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి... మంథని మండలం నాగపెల్లి లో తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి గారి తల్లి మరణించగా, వారి అంత్యక్రియలలో తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు పాల్గొని మానవత్వాన్ని చాటుకున్నారు.



సర్పంచ్ ఉప సర్పంచులు స్వయంగా పాడె మోసి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి తో పాటు ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు కామ బాపు, మేనం రాకేష్ పలువురు ప్రముఖులు పాల్గొని మృతురాలికి ఘనంగా నివాళులర్పించారు.

### అడ్వాలపల్లి ప్రైమరీ పాఠశాలను ప్రారంభించాలని
## జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి



మల్హర్, ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని అడ్వాలపల్లి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వెంటనే రీ ఓపెన్ చేయాలని, అలాగే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టే ప్రీ ప్రైమరీ స్కూల్‌ను అక్కడే నెలకొల్పాలని బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు భూపాలపల్లిలోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ రాజగోపాల్ కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ విద్యాసంవత్సరం నుండే తరగతులు ప్రారంభించాలని ఆయన కోరారు.

## ఆరు గ్యారంటీలపై బీజేపీ, బీఆర్ఎస్

# విమర్శలు హాస్యాస్పదం

**- రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం-అభివృద్ధి పరిపాలన : నరుకుడు ఎలీషా**

**- ప్రజా హిత పథకాల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతోందని వ్యాఖ్య**



ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలుపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య సతీమణి, మహిళా నాయకురాలు నరుకుడు ఎలీషా మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా హితాన్ని లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తున్నదని తెలిపారు.రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించడం గొప్ప నిర్ణయమన్నారు.విద్యా రంగంలో సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు 25 రకాల వస్తువులు, అల్పాహారం అందించడంతో పాటు వారానికి మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావా అందిస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించడాన్ని స్వాగతించారు. ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు ప్రగతికి నాంది అన్నారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పేరెంటల్ సపోర్ట్ చట్టం-2026 ద్వారా తల్లిదండ్రులను పోషించని పిల్లలపై చర్యలు తీసుకునే విధంగా చట్టం రూపొందించడాన్ని అభినందించారు. తల్లిదండ్రులు కలెక్టర్‌కు దరఖాస్తు చేస్తే 60 రోజుల్లో సమస్య పరిష్కారం చేసి, వారి పోషణకు సంపాదనలో 15 శాతం లేదా నెలకు రూ. 10,000 వరకు ప్రభుత్వమే వసూలు చేసి అందజేస్తుందని తెలిపారు.వరి పంటకు ప్రోత్సాహకంగా సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్, మక్కలకు రూ. 2400 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 60 వేల ఉద్యోగాల కల్పనతో పాటు ప్రజాధరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన వారు అభివృద్ధి, సంక్షేమాలను విస్మరించి ఖజానాను దోపిడీ చేశారని ఆరోపించారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు, జనధన్ ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేస్తామన్న హామీలను ఎందుకు నెరవేర్చలేదో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు

# గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్ )

జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు.

ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శరీరం-మనసు-ఆత్మ సమతుల్యతకు యోగమే మార్గం: కలెక్టర్ డా. సత్య శారద

**ప్రపంచ హోమియోపతి, ఆయుష్ దినోత్సవ వేడుకల్లో యోగ పై అవగాహన**

**ఖిలా వరంగల్‌లో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం ప్రారంభం**



ఏప్రిల్ 10, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగమే సరైన మార్గమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ ఐదవ రోజు సందర్భంగా శుక్రవారం ఖిలా వరంగల్‌లో "ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన యోగ ప్రదర్శనలో కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయుష్ పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఖిలా వరంగల్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు, నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి, ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము, డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, నర్సులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపై కాన్వాయ్ ఆపి.. హమాలీలతో

# ముచ్చటించిన మంత్రి పొంగులేటి

**- బుద్దారం వద్ద మానవీయత చాటుకున్న మంత్రి : క్యాన్సర్ బాధితుడికి అండగా ఉంటానని భరోసా.**

పాలేరు ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్ )

నేలకొండపల్లి శుక్రవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తనలోని మానవీయ కోణాన్ని మరోసారి చాటుకున్నారు. ఆపదలో ఉన్నామన్న సామాన్యుడికి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పర్యటన నిమిత్తం వెళ్ళి ఖమ్మం తిరిగి వస్తున్న మంత్రి బుద్దారం గ్రామం సమీపంలో రోడ్డుపై ధాన్యం తూకం వేస్తున్న హమాలీలను చూసి తన వాహనాన్ని ఆపారు.

**ఆత్మీయ పలకరింపు...** ప్రొటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి నేరుగా హమాలీల వద్దకు వెళ్లిన మంత్రి వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. "పనులు ఎలా జరుగుతున్నాయి? ఆదాయం సరిపోతుందా? ఇంట్లో అందరూ క్షేమమేనా?" అంటూ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. మంత్రి స్వయంగా తమ వద్దకు వచ్చి పలకరించడంతో హమాలీలు ఆనందానికి లోనయ్యారు.

**నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తాం**

ఈ సంభాషణలో భాగంగా ఓ హమాలీ తన సోదరుడు క్యాన్సర్‌తో పోరాడుతున్నాడని, వైద్యం చేయించుకోలేక



అవస్థలు పడుతున్నామని తన ఆవేదనను మంత్రికి విన్నవించుకున్నాడు. ఆ మాట విన్న వెంటనే చలించిన మంత్రి.. "క్యాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందేలా చూస్తానని" హామీ ఇచ్చారు. వైద్యానికి అయ్యే ఖర్చుల విషయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజానాయకుడంటే ఇలాగే ఉండాలి..క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని, తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి తీరుపై హమాలీలు, స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. సామాన్యుడి కష్టాన్ని గుర్తించే నాయకుడు ఉండటం తమ అదృష్టమని వారు హర్షం వ్యక్తం చేశారు.

# బడుగుల ఆశాజ్యోతి పూలే

స్వతంత్ర భారతాన గాంధీజీ 'మహాత్మ' అయితే, స్వతంత్ర భార తానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే 'మహాత్ముడి'గా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతి రావ్ గోవింద్ రావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఏడాది వయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువు



మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలేను చూసి ఒక ఉపాధ్యాయుడు జ్యోతి రావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాదమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావు లకు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్ వాషింగ్టన్ జీవితవ దీక్షలు ప్రభావితం చేయకంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అల టయ్యాయి. సమాజంలో సగభాగ మైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు విద్యావంతులు కావాలని ముందు తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఆనాటి సమాజంలో జరిగే బాల్యవివా హాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా 'బాలహత్య ప్రతి బంధక్ గృహ' కేంద్రాన్ని స్థాపించి, వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. సమసమాజ స్థాపనకై శ్రమించిన జ్యోతిబా పూలే 1890 నవంబర్ 28న కన్నుమూశాడు.

(నేడు పూలే 199వ జయంతి)

బొడ్డు బాబురావు,
ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత - 8187884699

# అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

**బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలోట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది**

**అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్ : సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.**



ఖమ్మం ఏప్రిల్ 10(ప్రజా కలం న్యూస్ )

సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాద దురంహంకారంతో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత

ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేడు ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో. అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**- చేరాలు భార్యకు అండగా నిలిచిన స్నేహితులు**

**-కిడ్నీ వ్యాధితో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి రూ.18 వేల సహాయం**

ఏప్రిల్ 10 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్ధన్నపేట)వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో స్థానికంగా నివసించే చేరాలు భార్యకు స్నేహితులు అండగా నిలిచారు. ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇతివేల మృతి చెందిన చేరాలు కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని తెలుసుకున్నారు.విషాదంలో ఉన్న కుటుంబాన్ని తీర దిద్దేందుకు స్నేహితులు ముందుకు వచ్చి, తమ వంతు సహాయంగా నగదు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకటై తమ మిత్రుని కుటుంబానికి సహాయం చేయాలని



నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో సేకరించిన రూ. 18 వేల ఆర్థిక సహాయాన్ని చేరాలు కుటుంబానికి అందజేశారు. మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్నేహితులు తెలిపారు.

# ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరం ప్రారంభం.

## ప్రజలు ఆయుష్ సేవలు వినియోగించుకోవాలి: కలెక్టర్ కె. హైమావతి.




సిద్ధిపేట ప్రజాకలం ఏప్రిల్ 10.

ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో అందుబాటులో ఉన్న ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో నిర్వహించిన ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద, యునాని, హోమియోపతి ఓపీ వార్డులను పరిశీలించి, మెడిసిన్ పంపిణీ కేంద్రంలో మందులను తనిఖీ చేశారు. రోగులకు మందులు ఇవ్వడమే కాకుండా వాటి వినియోగం, ఆహారపు అలవాట్లపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని వైద్యులకు ఆదేశించారు. పలువురు రోగులతో మాట్లాడిన కలెక్టర్, మోకాళ్ల నొప్పులు, జీర్ణ సంబంధ సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుష్ వైద్యం ఉపయోగకరమని తెలిపారు. ఈ మందులు వాడే సమయంలో పులుపు ఆహారానికి దూరంగా ఉండాలని, మొక్కజొన్న గంజి, రాగి జావ వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ఈ వారం "హెల్త్ వీక్"గా నిర్వహిస్తున్నామని, ఈ నేపథ్యంలో ఆయుష్ సేవలపై అవగాహన కల్పించేందుకు ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో 50 పడకల సదుపాయంతో 24 గంటల పాటు ఓపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఉచితంగా మందులు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి మూలికలతో తయారు చేసిన మందులు కావడంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స సేవలు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ఆయుష్ వైద్య సేవలపై విస్తృత ప్రచారం చేసి జిల్లా నలుమూలల ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గ మంజుల రాజ్ నర్సు, ఆయుష్ ఆసుపత్రి సూపరిండెంట్ ఉమాదేవి, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్‌లో భారీగా పీడీఎస్ బియ్యం స్వాధీనం.

# రైస్ మిల్‌పై ఆకస్మిక దాడి.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 10.

విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ టీమ్--2 సంయుక్తంగా రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామంలో ఉన్న శ్రీ సాయి మహాదేవ రైస్ మిల్లుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల సందర్భంగా సుమారు 1100 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఇదే సమయంలో ఒక వాహనం రైస్ మిల్ ప్రాంగణంలోకి ప్రవేశిస్తుండగా అదుపులోకి తీసుకుని, అందులో ఉన్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. విచారణలో డ్రైవర్ తెలిపిన ప్రకారం, ఈ బియ్యం బచ్చు రత్నాకర్‌కు సంబంధించినదిగా, అమ్మకానికి ఈ రైస్ మిల్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించాడు. డ్రైవర్ ద్వారా రైస్ మిల్లర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, అతని గుర్తింపు బచ్చు రత్నాకర్‌గా నిర్ధారించబడింది. అయితే పలుమార్లు ఫోన్ కాల్స్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో ప్రస్తుతం అతను పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత రైస్ మిల్లర్‌పై గతంలో కూడా పీడీఎస్ బియ్యం మళ్లింపు కేసులు మరియు ఇతర క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి. ఇలాంటి అక్రమాల నేపథ్యంలో ఈ రైస్ మిల్‌ను గతంలోనే ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ కార్యకలాపాల నుంచి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు వెల్లడించారు. పంచనామా ప్రకారం స్వాధీనం చేసుకున్న 1100 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని భద్రపరిచేందుకు తొగుట, మిరుదొడ్డి ఎంఎల్ఎస్ పాయింట్లకు అప్పగించారు.

ఈ ఘటనపై రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడంతో పాటు, ఎస్సెంటిల్ కామడిటీస్‌యాక్ట్, 1955 కింద 6ఏ కేసు నమోదు చేశారు. అదేవిధంగా తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్ 2016 మరియు తెలంగాణ కస్టమ్ మిల్లింగ్ ఆర్డర్ 2015 ఉల్లంఘనలకు సంబంధించిన చర్యలు కూడా తీసుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి సమర్పించారు.




# జీహెచ్ఎంసీలో నామినేషన్ విధానంలో పనులు

## కాంగ్రెస్ పాలనల భారీ అవినీతి-కల్వకుంట్ల కవిత
## సీఎం రేవంత్ రెడ్డి అనుచరులకు టెండర్లు



హైదరాబాద్, ఏప్రిల్ 10: ప్రజా కలం ప్రతినిధి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), హెచ్ఎండీఏ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతోందని భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన అనుచరులకు నామినేషన్ పద్ధతిలో టెండర్లు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. సాధారణంగా 5 లక్షల రూపాయలు దాటితేనే టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా 1,148 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగించడం తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కోడ్‌ను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. 2023లో వేసిన కమిటీ సైతం నామినేషన్ పద్ధతిని వ్యతిరేకించినా, తాజా ప్రభుత్వం పాత పద్ధతుల్నే కొనసాగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ధ్వజమెత్తారు.

హైదరాబాద్ అభివృద్ధి పేరుతో హెచ్ఎండీఏ పరిధిలోని 35 వేల కోట్ల విలువైన ప్లాట్లను అమ్మిన ప్రభుత్వం,ఆ నిధులను నగర అభివృద్ధికి వాడకుండా దారి మళ్లిస్తోందని కవిత ఆరోపించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులను హైడ్రా పేరుతో బెదిరిస్తూ,చదరపు అడుగుకు 150 రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ వేధింపులు ఆపకపోతే అవినీతి చిట్టాను ఈడీకి అందజేస్తామని స్పష్టం చేశారు. ఇక ఔటర్ రింగ్ రోడ్ నిర్వహణలో జరుగుతున్న అక్రమాలపై సిట్ వేసినా, ముఖ్యమంత్రితో జరిపిన సిట్టింగ్ వల్ల ఆ విచారణ కనుమరుగైందని ఎద్దేవా చేశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాలక్షేపం చేయకుండా,మొదట ప్రస్తుత హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.

ఎంపీ అరవింద్ వ్యాఖ్యలుసరికాదు-కవిత

మహిళా బిల్లు అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై కూడా కవిత అసహనం వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం మహిళలను మోసం చేయడమేనని, 2027 జనాభా గణన తర్వాతే వీటిని అమలు చేస్తే బీసీ మహిళలకు సరైన అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యల పై ఆమె తీవ్రంగా స్పందిస్తూ, తెలంగాణ ఆడబిడ్డల స్వయంప్రతిపత్తిని కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కేవలం కమిషన్ల కోసమే రీ-టెండర్లు పిలవడం సరికాదని ఆమె హితవు పలికారు. జాగృతి పార్టీ కార్యక్రమం కోసం 21 కమిటీలను నియమించామని, సభ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

# కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి

## త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ
## కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో జాయిన్ అవుతా -మాజీ మంత్రి జీవన్ రెడ్డి




గజ్వేల్ నియోజకవర్గం:10 ఏప్రిల్ 2026

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకుండా తిరోగమనం చర్యగా పయనిస్తే ఎవరైనా పార్టీలో కొనసాగుతారా అని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం తో ప్రజల పక్షాన ఉండటం కోసం బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం లో కేసీఆర్ తో జీవన్ రెడ్డి సమావేశం అయ్యారు. సుమారు ఐదు గంటల పాటు కొనసాగిన చర్చలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కేటీఆర్,వేముల ప్రశాంత్ రెడ్డి,కొప్పుల ఈశ్వర్, ఎల్ వి.రమణ,గంగుల కమలాకర్, విద్యాసాగర్ రావు,సంజయ్ లతో పాటు పలువురి తో కేసీఆర్ సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఫామ్ హౌస్ బయటకు వచ్చిన జీవన్ రెడ్డి.సీఎం కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందనీ, ఒకప్పుడు పీసీసీ చెప్పినట్టు సీఎం నడుచుకునే వారనీ కానీ ఇప్పుడు సీఎం చెబితే పీసీసీ అమలు చేస్తోందనీ అన్నారు.త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో జాయిన్ అవుతా అని అన్నారు.పీసీసీ తప్పు చేసి ఆ నింద ఏఐసీసీ పై వేస్తుందనీ,నాకు 14 సార్లు బి ఫామ్ ఇచ్చారంటే అది నా సమర్థతోనే ఇచ్చారనీ,నేను కంటెంట్ ఉన్న నాయకున్నీ కాబట్టే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందనీ అన్నారు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనంలో పయనిస్తుందనీ, కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైందనీ అన్నారు.మిగిలిన రెండున్నరేళ్లు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం బాగా పని చేయాలని కోరుకుంటున్నానీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేకపోవడం తిరోగమనం చర్యగా పయనిస్తే ఎవరైనా పార్టీలో కొనసాగతారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఉనికిని కోవడానికి ప్రదేశ్ కాంగ్రెస్,అధిష్టానం నిస్సహాయత అని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఫీజు రియంబర్స్మెంట్ 276 కోట్ల నిధులు విడుదల చేస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం వాట చెల్లించక పోవడంతో ఆ నిధులు తిరిగి వెళ్లిపోయాయనీ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు రెండు సార్లు ఇవ్వలేదు ఈ సారి రబీ మాసంలో కూడా ఇస్తుందో లేదో తెలియడం లేదని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడం తో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నాననీ అన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రజలు 10 సంవత్సరాల తరువాత మార్పు కోరారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండున్నర సంవత్సరాలకే ప్రజలు మార్పు కోరుతున్నారనీ జీవన్ రెడ్డి అన్నారు.



# డాక్టరు అన్నపూర్ణకు ఘన సన్మానం

గజ్వేల్: 10 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యారోగ్య శాఖలో విశేష ప్రతిభకనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారానికి గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ కేంద్రం గజ్వేల్ నందు శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు,నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం తన ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలోని ప్రతి ఒక్క ఉద్యోగి. అంకితభావానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. వైద్యులు, నర్సింగ్ స్టాఫ్,ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు,పారామెడికల్ మరియు కానిటేషన్ సిబ్బంది అంతా ఒక కుటుంబంలా కలిసి పనిచేయడం దల్లే ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచిందన్నారు.సిద్దిపేట జిల్లాను వైద్యారోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగాపేందుకు తన వంతు కృషి వేస్తానన్నారు.తమకు సహకరించిన ప్రతి ఇఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సుశీల, డాక్టర్ రేఖ, డాక్టర్ సుజాత, డెంటిస్ట్ డాక్టర్ నాగలక్ష్మి, ఆప్తమాలోజి డాక్టర్ కవిత , డాక్టర్ శ్రీజ నర్సింగ్ సూపరశీటెండెంట్ సువర్ణ, పూల గుచ్చిమిచ్చి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విమల, ఫార్మసీ ఆఫీసర్స్ శ్రీనివాస్ చారి, మోహన్ బండారి, హెడ్ నర్సులు నిర్మల, వకులాదేవి ,నర్సింగ్ ఆఫీసర్స్ సిహెచ్, పుష్ప ,జే .శాంతి, కనకలక్ష్మి ,రాణి, శకుంతల, అమృత, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి ,హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఇమ్యునైజేషన్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం తుమ్మ లత. భారతి థియేటర్ అసిస్టెంట్స్ ఆంజనేయులు, మురళి, రవి, ల్యాబ్ టెక్నీషియన్ కే.సౌందర్య జి. రాజేశ్వరి బి.రమాదేవి.డాటా ఎంట్రీ ఆపరేటర్స్ జి.అశోక్,ఎమ్.ప్రవంతి. సబార్డినేట్ కనకయ్య ,మరియు హాస్పిటల్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు.

# సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా 23 మొబైల్ ఫోన్ల రికవరీ చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు

### మొబైల్ ఫోన్ల రికవరీ చేసిన టీమ్ ను అభినందించిన రాజేంద్రనగర్ ఆర్ జి ఐ డివిజన్ ఏసీపీ శంషాబాద్ జోన్ డిసిపి



మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోయిన 23 మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అందజేశారు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి, పహాడీషరీఫ్ పోలీసులు వివిధ ప్రాంతాలలో పోయిన మొత్తం 23 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను వాటి అసలు యజమానులకు పోలీసు అధికారుల సమక్షంలో అందజేశారు. గతంలో తమ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సాంకేతిక సాయంతో ఫోన్లను వెతికి పట్టుకున్న పోలీసులకు ఈ సందర్భంగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విశేష ప్రతిభ కనబరిచిన పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీ నారాయణ రెడ్డిని, సబ్-ఇన్‌స్పెక్టర్లను మరియు క్రైమ్ టీంను రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ, శంషాబాద్ జోన్ డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

పోలీస్ శాఖ తీసుకుంటున్న ఇటువంటి చొరవ, ప్రజల ఫిర్యాదులపై వేగంగా స్పందించడం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో ఏ విధంగా ఉపయోగించవచ్చో అనడానికి నిదర్శనంగా నిలుస్తుంది.మొబైల్ ఫోన్లు పోయినా లేదా దొంగతనానికి గురైనా ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే తమ పరికరాలను బ్లాక్ చేయడానికి మరియు వెతికి పట్టుకోవడానికి సీఈఐఆర్ సేవలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజల సేవలో పహాడీషరీఫ్ పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, సురక్షితమైన సమాజం కోసం పౌరులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# మహేశ్వరంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

### కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్



మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మేడం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం గ్రామ 14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పినా మౌని శ్రీకాంత్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇటామోని లావణ్య భర్త అంజయ్య గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు పుట్టగానే మురుపాలను వెంటనే గంట లోపలనే పట్టించాలి

### ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి
### వివిధ గ్రామాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించిన
### ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి శ్రీ



మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)

పోషణ పక్వాడలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని అమీర్పేట్ సెక్టార్ మాణిక్యమ్మగూడ గ్రామంలో, అమీర్పేట్ గ్రామం లో సిడిపిఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శుక్రవారం నాడు పోషణ పక్వాడ లో భాగంగా మన పెద్దవాళ్ళు తినే ఆహారం వారి గ్రామంలో ఉన్న వృద్ధులు ఎక్కువ గా జొన్నలు , రాగులు సద్దాలతో తయారు చేసిన ఆహారం ఎక్కువ తిని ఆరోగ్యాంగా ఉన్నామని తమఅనుభవాలని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లోగ్రామ సర్పంచ్ పతుల మల్లమ్మ వారి అనుభవాలు కూడా వివరించారు. సీడీపీఓ శాంతిశ్రీ మాట్లాడుతూ 1000 రోజుల అంటే గర్భధారణ సమయం 270ంబిడ్డ పుట్టినప్పటి నుండి 2సంవత్సరాల వరకు (365,365=730)ఉన్న వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి కూడా తెలియజేయడం జరిగింది బిడ్డకు పుట్టగానే మురుపాలను వెంటనే గంట లోపలనే పట్టించాలి. మురుపాలలో ఉండే లాభాల గురించి కూడా తెలియజేయడం జరిగింది. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఎలాంటి ద్రవపదార్థాలు కూడా బిడ్డకు ఇవ్వకూడదు. తల్లిపాల వల్ల బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఇమ్యూనిటీ పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఉంటుంది .బిడ్డకు తల్లిపాల్లో కావలసిన పోషకాలు ద్రవపదార్థాలు అన్ని తల్లిపాలలో ఉంటాయి. ఎలాంటి ఇతర ఆహారము ద్రవ పదార్థాలను బిడ్డకు ఇవ్వకుండా కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని ఇవ్వడం గురించి కూడా తెలియజేయడం జరిగింది. గర్భిణిగా ఉన్నప్పుడు తల్లి మానసికంగా ప్రశాంతంగా ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఆ ప్రశాంతమైన వాతావరణం లో ఉండాలే గర్భిణిగా ఉన్నప్పుడు అత్త భర్త సపోర్టు కూడా ఉండాలి. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకుని ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని కూడా ప్రతి తల్లి వినియోగించుకోవాలి. ఇంకా గ్రామ వార్డ్ సభ్యులు మంచినీళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న కెమికల్ వాడిన అంత కలుషితం అవుతుంది అందరూ ఆర్గానిక్ ఫుడ్ తినడం మంచిది అని వివరించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ,గ్రామ వార్డ్ సభ్యులు ఉప సర్పంచ్ చేగురి చంద్రకళ,వన్నడ రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, సుగుణ, అనిత, జయమ్మ,విజయకుమారి, సంతు మరియు గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

గజ్వేల్ :10 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి,శుక్రవారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు,వాసుదేవ పుణ్యాహవాచనము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం,ధ్వజారోహణము, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ మాట్లాడుతూ గజ్వేల్ లోని అతి పురాతనమైన శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నుండి ప్రారంభమై మంగళవారం వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని,బ్రహ్మోత్సవాలలో పాల్గొని దేవదేవతల కరుణాకటాక్షాలు పొందాలని, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి



కలుగుతుందని,శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి,దేవదేవతల కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు

# సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలల భవనాలకు మహర్దశ.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా కలం):

సంగారెడ్డి ,సదాశివపేట మున్సిపాలిటీ ల పరిధి లో అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ళ లో భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా, పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెలలో కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా, శుక్రవారం డిఆర్ఓ పాండు సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.

అదనపు తరగతి గదులు, హాస్టల్ వసతి కోసం ప్రత్యేకంగా భవనాలు, స్కూళ్లు, కాలేజీల్లో టాయిలెట్స్, మెరుగైన నీటి వసతి, అవసరమైన ఇతరత్రా అన్ని సదుపాయాలు కల్పించడం కోసం రూపొందించిన నిధుల ప్రతిపాదనలపై చర్చించారు.

ప్రధానంగా తారా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బాయ్స్ హై స్కూల్ లలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, విద్యార్థులు ఉండేందుకు తగినన్ని హాస్టల్ గదులు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.

భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగినట్లుగా నూతన భవనాలను నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. నిధుల విషయంలో సంకోచించాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు ప్రయోజనం దక్కడమే ముఖ్య విషయమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా మరోసారి ప్రతి విద్యా సంస్థ వారీగా ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు.

ముఖ్యమంత్రిని అడిగి తాను అవసరమైనన్ని నిధులు తెప్పిస్తానని ఈ సందర్భంగా జగ్గారెడ్డి తెలిపారు. దాంతోపాటు సి ఎస్ ఆర్ నిధులు కూడా వీలైనంత ఎక్కువ తెప్పించేందుకు సమీక్ష సమావేశం నుంచే ఆయన అరబిందో, ఎమ్మెస్ ఎన్, యుబి తదితర కంపెనీల పెద్దలతో ఫోన్లో మాట్లాడారు. ఆయా కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాల, హాస్టల్ వసతి.. ఇలా ఒక్కో విద్యాసంస్థకు సంబంధించి అవసరమైన నిధుల ఎస్టిమేషన్లను సిద్ధం చేయాలని జగ్గారెడ్డి, నిర్మల ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈనెల 25న మరోమారు సమావేశమై ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలపై చర్చించి త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు.

# చిరుత పులి సంచరిస్తున్న పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

మెదక్ ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి ) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రమైన అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట మండల పరిధిలో చిరుతపులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలుసునా తెలియనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంగమం అధ్యక్షులు బ్రహ్మాచారి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ మండల ఫారెస్ట్ రేంజ్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని . పెద్ద శంకరంపేట్ ఇతర గ్రామాలలో చిరుత పులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు ధ్రువకరించారని, తగ్గట్టు చర్యలు చేపట్టలేదు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల గత రెండు రోజుల కింద రేగోడు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఒక లేగ దూడను పట్టుకు తిన్నట్లు ఆ గ్రామ ప్రజల ద్వారా తెలిసింది. గత నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ నేటి వరకు చర్యలు లేవని, ఇప్పటికైనా చిరుత పులిని పట్టుకొని ఎక్కడైనా దట్టమైన పెద్ద అడవిలో వదిలేయాలని, మళ్లీ జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్ల పొలాలకు వెళ్లి రైతులు పశువుల కాపర్ లు భయాందోళనకు గురి కావడమే కాకుండా శుక్రవారం రోజున ఒక మూగ జీవి బలైందన్నారు. ఈ విషయమై జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ కి ఫోన్లో వెంటనే పులిని పట్టుకోవాలని అటవీ ప్రాంతంలో వదిలేసి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. ఫారెస్ట్ అధికారులు గట్టి చర్యలు చేపట్టకపోతే ధర్నా రాస్తారోకో చేస్తామని వారు హెచ్చరించారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

### -పట్టించుకోని అధికారులు -పొంచి ఉన్న ఆరోగ్య ముప్పు!




గజ్వేల్:10 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసుల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం ఉన్నప్పటికీ,స్థానిక హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, టిఫిన్ సెంటర్లు,రోడ్డు పక్కన ఉన్న చిరుతిండి దుకాణాల్లో వీటి వాడకం యథేచ్ఛగా సాగుతోంది.ప్లాస్టిక్ వినియోగం పట్ల మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర పోతున్నారనే విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లలో వడ్డించడం వల్ల ఆ ప్లాస్టిక్‌లోని ప్రమాదకర రసాయనాలు ఆహారంలో కలుస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలికంగా ప్లాస్టిక్ కలిసిన ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. పేగు సంబంధిత వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. వాడి పడేసిన ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీలు పూడిపోవడమే కాకుండా,పశువుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతోంది. అధికారుల నిర్లక్ష్యం పట్టణంలో ప్లాస్టిక్ అమ్మకాలు బహిరంగంగా జరుగుతున్నా, మున్సిపల్ అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ రహిత గజ్వేల్ కోసం చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం,మున్సిపల్ కమిషనర్ స్పందించి,తక్షణమే ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్లాస్టిక్ ప్లేట్లు విక్రయించే హోల్ సేల్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే పర్యావరణానికి మేలు చేసే విస్తరాకులు,పేపర్ ప్లేట్ల వాడకాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశ..

### - ప్రజలతో కలిసి ముందుకు ! - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 10.

దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్ నగర్, లింగరాజ్ పల్లి, కోనాయి పల్లి, గోవిందాపూర్, పోసాన్ పల్లి, గువ్వలేగి, ఉప్పరపల్లి మరియు దౌల్తాబాద్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, పాఠశాల అభివృద్ధి, మహిళా సంఘ భవనాలు మరియు అంగన్వాడి కేంద్రాల నిర్మాణంతో గ్రామాల్లో సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంఘ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, చిన్నారుల అభివృద్ధి కోసం అంగన్వాడి భవనాలను



నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత

### - మెడ్-వన్ హాస్పిటల్స్ మేనేజింగ్
### - డైరెక్టర్ వెంకట్ రమణారెడ్డి

గజ్వేల్:10ఏప్రిల్2026 (ప్రజా కలం ప్రతినిధి )

డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత అని మెడ్-వన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ రమణారెడ్డి అన్నారు.మెడ్-వన్ హాస్పిటల్స్, గజ్వేల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న ప్రోమో రన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.



యాంటీ డ్రగ్స్ తో పాటు ఫిట్ నెస్ పై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వారితో గజ్వేల్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు జంగం రమేష్ గౌడ్,కె.మధుసూదన్ రెడ్డి,తాళ్ల నరేష్ గౌడ్,తాళ్ల నానిగౌడ్,ముస్తఫా,గుజ్జ ప్రవీణ్,అష్రఫ్ మెడ్-వన్ హాస్పిటల్స్ ప్రతినిధులు రాజుగౌడ్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా 23 మొబైల్ ఫోన్ల రికవరీ చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు

### మొబైల్ ఫోన్ల రికవరీ చేసిన టీమ్ ను అభినందించిన రాజేంద్రనగర్ ఆర్ జి ఐ డివిజన్ ఏసీపీ శంషాబాద్ జోన్ డిసిపి



మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోయిన 23 మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అందజేశారు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి, పహాడీషరీఫ్ పోలీసులు వివిధ ప్రాంతాలలో పోయిన మొత్తం 23 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను వాటి అసలు యజమానులకు పోలీసు అధికారుల సమక్షంలో అందజేశారు. గతంలో తమ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు, ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సాంకేతిక సాయంతో ఫోన్లను వెతికి పట్టుకున్న పోలీసులకు ఈ సందర్భంగా తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విశేష ప్రతిభ కనబరిచిన పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీ నారాయణ రెడ్డిని, సబ్-ఇన్‌స్పెక్టర్లను మరియు క్రైమ్ టీంను రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ, శంషాబాద్ జోన్ డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

పోలీస్ శాఖ తీసుకుంటున్న ఇటువంటి చొరవ, ప్రజల ఫిర్యాదులపై వేగంగా స్పందించడం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో ఏ విధంగా ఉపయోగించవచ్చో అనడానికి నిదర్శనంగా నిలుస్తుంది.మొబైల్ ఫోన్లు పోయినా లేదా దొంగతనానికి గురైనా ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే తమ పరికరాలను బ్లాక్ చేయడానికి మరియు వెతికి పట్టుకోవడానికి సీఈఐఆర్ సేవలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజల సేవలో పహాడీషరీఫ్ పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని, సురక్షితమైన సమాజం కోసం పౌరులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలల భవనాలకు మహర్దశ.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా కలం):

సంగారెడ్డి ,సదాశివపేట మున్సిపాలిటీ ల పరిధి లో అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ళ లో భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా, పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా జగ్గారెడ్డి, నిర్మల సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నెలలో కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి కొనసాగింపుగా, శుక్రవారం డిఆర్ఓ పాండు సమక్షంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.

అదనపు తరగతి గదులు, హాస్టల్ వసతి కోసం ప్రత్యేకంగా భవనాలు, స్కూళ్లు, కాలేజీల్లో టాయిలెట్స్, మెరుగైన నీటి వసతి, అవసరమైన ఇతరత్రా అన్ని సదుపాయాలు కల్పించడం కోసం రూపొందించిన నిధుల ప్రతిపాదనలపై చర్చించారు.

ప్రధానంగా తారా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, బాయ్స్ హై స్కూల్ లలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, విద్యార్థులు ఉండేందుకు తగినన్ని హాస్టల్ గదులు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.

భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగినట్లుగా నూతన భవనాలను నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. నిధుల విషయంలో సంకోచించాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు ప్రయోజనం దక్కడమే ముఖ్య విషయమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా మరోసారి ప్రతి విద్యా సంస్థ వారీగా ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు.

ముఖ్యమంత్రిని అడిగి తాను అవసరమైనన్ని నిధులు తెప్పిస్తానని ఈ సందర్భంగా జగ్గారెడ్డి తెలిపారు. దాంతోపాటు సి ఎస్ ఆర్ నిధులు కూడా వీలైనంత ఎక్కువ తెప్పించేందుకు సమీక్ష సమావేశం నుంచే ఆయన అరబిందో, ఎమ్మెస్ ఎన్, యుబి తదితర కంపెనీల పెద్దలతో ఫోన్లో మాట్లాడారు. ఆయా కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాల, హాస్టల్ వసతి.. ఇలా ఒక్కో విద్యాసంస్థకు సంబంధించి అవసరమైన నిధుల ఎస్టిమేషన్లను సిద్ధం చేయాలని జగ్గారెడ్డి, నిర్మల ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈనెల 25న మరోమారు సమావేశమై ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలపై చర్చించి త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు.

# మహేశ్వరంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

### కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్



మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మేడం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం గ్రామ 14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పినా మౌని శ్రీకాంత్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇటామోని లావణ్య భర్త అంజయ్య గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి సంచరిస్తున్న పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

మెదక్ ఏప్రిల్ 10(ప్రజాకలం ప్రతినిధి ) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రమైన అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట మండల పరిధిలో చిరుతపులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలుసునా తెలియనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంగమం అధ్యక్షులు బ్రహ్మచారి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ మండల ఫారెస్ట్ రేంజ్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని . పెద్ద శంకరంపేట్ ఇతర గ్రామాలలో చిరుత పులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు ధ్రువకరించారని, తగ్గట్టు చర్యలు చేపట్టలేదు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల గత రెండు రోజుల కింద రేగోడు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఒక లేగ దూడను పట్టుకు తిన్నట్లు ఆ గ్రామ ప్రజల ద్వారా తెలిసింది. గత నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ నేటి వరకు చర్యలు లేవని, ఇప్పటికైనా చిరుత పులిని పట్టుకొని ఎక్కడైనా దట్టమైన పెద్ద అడవిలో వదిలేయాలని, మళ్లీ జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్ల పొలాలకు వెళ్లి రైతులు పశువుల కాపర్ లు భయాందోళనకు గురి కావడమే కాకుండా శుక్రవారం రోజున ఒక మూగ జీవి బలైందన్నారు. ఈ విషయమై జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ కి ఫోన్లో వెంటనే పులిని పట్టుకోవాలని అటవీ ప్రాంతంలో వదిలేసి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. ఫారెస్ట్ అధికారులు గట్టి చర్యలు చేపట్టకపోతే ధర్నా రాస్తారోకో చేస్తామని వారు హెచ్చరించారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

### -పట్టించుకోని అధికారులు -పొంచి ఉన్న ఆరోగ్య ముప్పు!




గజ్వేల్:10 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసుల వినియోగం విచ్చలవిడిగా కొనసాగుతోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం ఉన్నప్పటికీ,స్థానిక హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, టిఫిన్ సెంటర్లు,రోడ్డు పక్కన ఉన్న చిరుతిండి దుకాణాల్లో వీటి వాడకం యథేచ్ఛగా సాగుతోంది.ప్లాస్టిక్ వినియోగం పట్ల మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర పోతున్నారనే విమర్శలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వేడివేడి పదార్థాలను ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లలో వడ్డించడం వల్ల ఆ ప్లాస్టిక్‌లోని ప్రమాదకర రసాయనాలు ఆహారంలో కలుస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలికంగా ప్లాస్టిక్ కలిసిన ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. పేగు సంబంధిత వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. వాడి పడేసిన ప్లాస్టిక్ వల్ల డ్రైనేజీలు పూడిపోవడమే కాకుండా,పశువుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతోంది. అధికారుల నిర్లక్ష్యం పట్టణంలో ప్లాస్టిక్ అమ్మకాలు బహిరంగంగా జరుగుతున్నా, మున్సిపల్ అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ రహిత గజ్వేల్ కోసం చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం,మున్సిపల్ కమిషనర్ స్పందించి,తక్షణమే ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్లాస్టిక్ ప్లేట్లు విక్రయించే హోల్ సేల్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే పర్యావరణానికి మేలు చేసే విస్తరాకులు,పేపర్ ప్లేట్ల వాడకాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిడ్డకు పుట్టగానే మురుపాలను వెంటనే గంట లోపలనే పట్టించాలి

### ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి వివిధ గ్రామాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించిన ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి శ్రీ



మహేశ్వరం, ఏప్రిల్ 10, (ప్రజా కలం)

పోషణ పక్వాడలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని అమీర్పేట్ సెక్టార్ మాణిక్యామ్మగూడ గ్రామంలో, అమీర్పేట్ గ్రామం లో సిడిపిఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శుక్రవారం నాడు పోషణ పక్వాడ లో భాగంగా మన పెద్దవాళ్ళు తినే ఆహారం వారి గ్రామంలో ఉన్న వృద్ధులు ఎక్కువ గా జొన్నలు , రాగులు సద్దాలతో తయారు చేసిన ఆహారం ఎక్కువ తిని ఆరోగ్యాంగా ఉన్నామని తమఅనుభవాలని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లోగ్రామ సర్పంచ్ పతుల మల్లమ్మ వారి అనుభవాలు కూడా వివరించారు. సీడీపీఓ శాంతిశ్రీ మాట్లాడుతూ 1000 రోజుల అంటే గర్భధారణ సమయం 270బిడ్డ పుట్టినప్పటి నుండి 2సంవత్సరాల వరకు (365,365=730)ఉన్న వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి కూడా తెలియజేయడం జరిగింది బిడ్డకు పుట్టగానే మురుపాలను వెంటనే గంట లోపలనే పట్టించాలి. మురుపాలలో ఉండే లాభాల గురించి కూడా తెలియజేయడం జరిగింది. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఎలాంటి ద్రవపదార్థాలు కూడా బిడ్డకు ఇవ్వకూడదు. తల్లిపాల వల్ల బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఇమ్యూనిటీ పిల్లల్లో రోగ నిరోధక శక్తి ఉంటుంది .బిడ్డకు తల్లిపాల్లో కావలసిన పోషకాలు ద్రవపదార్థాలు అన్ని తల్లిపాలలో ఉంటాయి. ఎలాంటి ఇతర ఆహారము ద్రవ పదార్థాలను బిడ్డకు ఇవ్వకుండా కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని ఇవ్వడం గురించి కూడా తెలియజేయడం జరిగింది. గర్భిణిగా ఉన్నప్పుడు తల్లి మానసికంగా ప్రశాంతంగా ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఆ ప్రశాంతమైన వాతావరణం లో ఉండాలే గర్భిణిగా ఉన్నప్పుడు అత్త భర్త సపోర్టు కూడా ఉండాలి. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకుని ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని కూడా ప్రతి తల్లి వినియోగించుకోవాలి. ఇంకా గ్రామ వార్డ్ సభ్యులు మంచినీళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న కెమికల్ వాడిన అంత కలుషితం అవుతుంది అందరూ ఆర్గానిక్ ఫుడ్ తినడం మంచిది అని వివరించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ,గ్రామ వార్డ్ సభ్యులు ఉప సర్పంచ్ చేగురి చంద్రకళ,వన్నడ రమాదేవి,అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, సుగుణ, అనిత, జయమ్మ,విజయకుమారి, సంతు మరియు గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి కొత్త దిశ..

### - ప్రజలతో కలిసి ముందుకు ! - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 10.

దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్ నగర్, లింగరాజ్ పల్లి, కోనాయి పల్లి, గోవిందాపూర్, పోసాన్ పల్లి, గువ్వలేగి, ఉప్పరపల్లి మరియు దౌల్తాబాద్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, పాఠశాల అభివృద్ధి, మహిళా సంఘ భవనాలు మరియు అంగన్వాడి కేంద్రాల నిర్మాణంతో గ్రామాల్లో సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంఘ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, చిన్నారుల అభివృద్ధి కోసం అంగన్వాడి భవనాలను



నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

గజ్వేల్ :10 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి,శుక్రవారం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు,వాసుదేవ పుణ్యాహవాచనము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం,ధ్వజారోహణము, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ మాట్లాడుతూ గజ్వేల్ లోని అతి పురాతనమైన శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నుండి ప్రారంభమై మంగళవారం వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని,బ్రహ్మోత్సవాలలో పాల్గొని దేవదేవతల కరుణాకటాక్షాలు పొందాలని, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి



కలుగుతుందని,శ్రీ సీతారామ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి,దేవదేవతల కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు

# డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత

### - మెడ్-వన్ హాస్పిటల్స్ మేనేజింగ్
### - డైరెక్టర్ వెంకట్ రమణారెడ్డి

గజ్వేల్:10ఏప్రిల్2026 (ప్రజా కలం ప్రతినిధి )

డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత అని మెడ్-వన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ రమణారెడ్డి అన్నారు.మెడ్-వన్ హాస్పిటల్స్, గజ్వేల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న ప్రోమో రన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.




యాంటీ డ్రగ్స్ తో పాటు ఫిట్ నెస్ పై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వారితో గజ్వేల్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు జంగం రమేష్ గౌడ్,కె.మధుసూదన్ రెడ్డి,తాళ్ల నరేష్ గౌడ్,తాళ్ల నానిగౌడ్,ముస్తఫా,గుజ్జ ప్రవీణ్,అష్రఫ్ మెడ్-వన్ హాస్పిటల్స్ ప్రతినిధులు రాజుగౌడ్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారం తో ఆకన్‌పల్లిలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

**మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణ**

మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తన 5 లక్షల సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. గ్రామంలో వీధి వెలుగుల సమస్యను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు



చేసిన ఈ లైట్లతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. అలాగే విధి లైట్స్ ఏ కాకుండా గ్రామంలోని రెండు సీసీ రోడ్లను సాంక్షన్ చేసి సీసీ రోడ్డు పనులను కూడా పూర్తి చేశారు. అందులో ఒకటి సంగెం గణేష్ ఇంటి నుండి పాత గ్రామ పంచాయతీ వరకు 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఒకటి, ఈసారి లక్ష్మయ్య ఇంటి నుండి భూపాల్ రెడ్డి ఇంటి వరకు 5 లక్షలతో నిధుల తో ఒకటి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కె ఎల్ ఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణ, రంగారెడ్డి జిల్లా మహిళ సంఘం సభ్యురాలు అయిల్ల కమలమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభు, సంజీవ, బాలమణి, కాత్రవత్ చిట్టిబాయి, కావాలి రమేష్, వీరెందర్, శ్రీనివాస్, కావాలి శేఖర్, కావాలి వెంకటేష్, చాకలి లక్ష్మణ్, నర్సింగ్ రావు, ప్రవీణ్ ,యాదయ్య, నర్సింహా, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో భారీ అగ్నిప్రమాదం

మేడ్చల్ : జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని రాంరెడ్డి నగర్లో అక్రమంగా నిల్వ ఉంచిన సాల్వెంట్ డ్రమ్ముల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. మంటల తీవ్రతకు కెమికల్ డ్రమ్ములు భారీ శబ్దాలతో పేలుతూ రోడ్లపైకి ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకోవడంతో, స్థానికులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంతో ఆందోళనలో స్థానికులున్నారు. మరోవైపు, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్న ఓ డెకరేషన్ సామగ్రి గోదాంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. ప్లాస్టిక్ వస్తువులు ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న ఇంటికి కూడా అంటుకున్నాయి.

'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా..

## ' అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమాలు

**ఏప్రిల్ 13 నుండి 18 వరకు 6 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.**




సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా కలం): "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్, యువకులతో గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలలో ఉన్న రోడ్డు భద్రత సమస్యలను గుర్తించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలను పాటించాలని, జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను ఎల్ఇడి స్క్రీన్లు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో గోడలపై వాల్ పెయింటింగ్‌లు వేయిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, పోలీసుకళా బృందాల ద్వారా చిన్న చిన్న నాటిక రూపంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలి అన్నారు.

ముఖ్యంగా పోలీసులుగా మనమే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని పోలీసు అధికారులు, సిబ్బందిపై కూడా ట్రాఫిక్ చలానాలు విధించాలని అధికారులకు ఆదేశించారు. వివిధ ఆటో, లారీ, బస్ డ్రైవర్ యూనియన్‌లతో సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు మరియు తరచూ ఎదురవుతున్న సమస్యలపై చర్చించాలని సూచించారు. పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, లౌడ్‌స్పీకర్లు, సోషల్ మీడియా ద్వారా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## ఐక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా కాలనీని సందర్శించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవిణ్య బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి



పటాన్ చేరు ఏప్రిల్ 10 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గం భారతీనగర్ డివిజన్‌లోని ఐక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా కాలనీని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవిణ్య పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కలిసి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు నేపథ్యంలో ఇళ్లు కూల్చి అపార్ట్‌మెంట్లు నిర్మించే ప్రతిపాదనపై కాలనీ ప్రజల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ ప్రవిణ్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో జీఓ 58 మరియు జీఓ 59 ద్వారా తమ ఇళ్లకు రెగ్యులరైజేషన్ పట్టాలు పొందామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి ఇంటి యజమానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినందున, ప్రస్తుతం ఉన్న ఇళ్లను కూల్చి అపార్ట్‌మెంట్‌లుగా నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు తమకు వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు తమకు ఇప్పటికే ఉన్న ఇళ్లలోనే అభివృద్ధి చేసుకునే విధంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు అలాగే 2017 సంవత్సరంలో రైల్వే లైన్ విస్తరణలో భాగంగా 221 ఇళ్లు కోల్పోయిన బాధితులకు అప్పట్లో రెవెన్యూ శాఖ ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు కేటాయించలేదని ఆదర్శ్ రెడ్డి కాలనీ ప్రజల తరఫున జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఇళ్లు కోల్పోయిన వారు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళు కేటాయించి సమస్యను పరిష్కరించాలని కోరారు మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉన్న ఇళ్లకు ఇంటి పన్ను విధించే అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు కాలనీ ప్రజలు వినిపించిన సమస్యలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవిణ్య సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**భానూరులో ఘనంగా ప్రారంభమైన టంగుటూరి అంజయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్**

పటాన్ చేరు ఏప్రిల్ 10 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి నిత్య జీవితంలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో మాజీ



ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై..ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని పేద, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత నేత టంగుటూరి అంజయ్య అని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తిని స్మరిస్తూ కిడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి. వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనగామ ఆస్పత్రిలో పసిపాప కిడ్నాప్ కలకలం

జనగామ : జనగామ మాతా శిశు ఆసుపత్రిలో బుధవారం రాత్రి ఒక మహిళ పసికందును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించింది. ఆటోలో తరలిస్తున్న శిశువును కుటుంబ సభ్యులు, స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. ఆగ్రహంతో మహిళకు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనతో ఆసుపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. కుటుంబ సభ్యులు ఆసుపత్రి డోర్లు, అద్దాలను ధ్వంసం చేశారు. పోలీసులు మహిళను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన జనగామ ఎమ్మెల్యే

హైదరాబాద్ : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసారు. కేంద్ర పథకం పేరుతో ఎమ్మెల్యేను మోసం చేసారు. అపరిచిత ఫోన్ కాల్ ద్వారా తెలంగాణ ఆర్థికశాఖలో అదనపు కార్యదర్శి అనంత అంటూ పరిచయం చేసుకొని పల్లా రాజేశ్వర్ రెడ్డి నుంచి లక్ష రూపాయలు కాజేసాడు. "వికసిత్ భారత్" పథకం పేరుతో నిందితుడు నమ్మబలికాడు. అర్హుల జాబితా పంపిస్తే రూ.10 లక్షల రుణాలు అంటూ మోసం చేసాడు.

ఒక్కొక్కరికి 2,500 చొప్పున 1లక్ష ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేసాడు. ఎమ్మెల్యే ఫోన్ పే ద్వారా డబ్బులు పంసారు. మళ్లీ డబ్బులు అడగడంతో అనుమానం వచ్చింది. దాంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.




## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వారానికి ఒకసారి 'డ్రై డే' పాటించాలని**

**హుడా కాలనీలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించిన బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ వెల్దండి సమ్మయ్య**

మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ వెల్దండి సమ్మయ్య అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్, బడంగ్ పేట్ సర్కిల్ -- 16 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ సర్కిల్ -- 16 గౌరవ డిప్యూటి కమీషనర్ ఆదేశాల మేరకు పెరుగుతున్న దోమల బెడదను అరికట్టడానికి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరచడానికి శుక్రవారం నాడు హుడా కాలనీలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల కాలనీ వాసులకు అవగాహన కల్పించడం. వారానికి ఒకసారి 'డ్రై డే' పాటించాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న వారు "దోమలను తరిముదాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం", "పరిశుభ్రతే మహాభాగ్యం" అనే నినాదాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. "ప్రభుత్వం అధికారులు తీసుకునే చర్యలతో పాటు, ప్రతి పౌరుడు తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమల రహిత సమాజం సాధ్యమవుతుంది" అని పిలుపునిచ్చారు. బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ శ్రీ వెల్దండి సమ్మయ్య, ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డి.ఈ.ఈ. అభినయ్ కుమార్, ఎ.ఇ. గంగా ప్రసాద్,యూ.సి.డి. పి ఓ అశ్విని, ఎంటమాలజీ రవీంద్రనాథ్ రెడ్డి, వైద్య బృందం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఓటీ భూముల వివరాలు ఇవ్వాలని ఎంఆర్ఓ కి దరఖాస్తు చేసిన అయిల్ల ఉమా చెంద్రశేఖర్ గౌడ్



మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం) మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామ రెవిన్యూ పరిధి లోగల పి ఓ టీ భూముల వివరాలు ఇవ్వాలని శుక్రవారం నాడు మహేశ్వరం తహసిల్దార్ కి అయిల్ల ఉమా చెంద్రశేఖర్ గౌడ్ దరఖాస్తు చేశారు. గట్టుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల 64 మరియు 65 సర్వే నెంబర్లలో గల పి ఓ టీ ( ప్రోహిబిటెడ్ /ప్రొటెక్టెడ్ అక్యూపైడ్ అసైనెడ్ టైప్ ) భూమికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని దరఖాస్తు పత్రం ఇవ్వడం జరిగింది.గట్టుపల్లి గ్రామానికి చెందిన భూమిలేని పేద రైతులకు అట్టి భూమిని కేటాయించడం కోసం పోరాడుతున్న గట్టుపల్లి రెండవ వార్డు సభ్యులు ఆయిల్ల శైలజ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కాసువాగు భూముల సమస్యపై రైతులు ధర్నాలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 613 (119)లో ఉన్న కాసువాగు భూముల సమస్యపై రైతులు నిర్వహిస్తున్న వంటావార్పు ధర్నా కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమం పేద రైతుల న్యాయమైన హక్కుల కోసం సాగుతున్న పోరాటానికి ప్రతీకగా నిలిచింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇందిరమ్మ పాలనలో పేద రైతులకు ప్రభుత్వ భూములను కేటాయించి వారి జీవనోపాధిని స్థిరపరిచిన విషయాన్ని గుర్తుచేశారు. దాదాపు 150 మంది నిరుపేద రైతులు 373 ఎకరాల కాసువాగు భూమిని ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ సుమారు 800 మంది కుటుంబ సభ్యుల జీవనాధారంగా మార్చుకున్నారని తెలిపారు. ఈ భూములు వారికి జీవనాధారంగా మారినట్లు పేర్కొన్నారు.అయితే 2014లో ఈ భూములను కొంతమంది ప్రభావశీలుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, 2016లో మ్యూటేషన్ కూడా పూర్తిచేసినట్లు ఆరోపించారు. అనంతరం రైతులను బెదిరింపులకు గురిచేస్తూ రౌడీలు, బౌన్సర్ల సహాయంతో సాగును అడ్డుకున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రముఖ నాయకులు, మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే పాత్రపై రైతులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేను ఆశ్రయించినప్పటికీ న్యాయం లభించలేదని వాపోయారు. భూముల చుట్టూ అక్రమంగా షెడ్లు నిర్మించినా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో పేద రైతులకు తీవ్ర అన్యాయం జరిగి, వారిని రోడ్డుపైకి తెచ్చిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాసువాగు రైతులు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) గారిని కలిసి తమ సమస్యలను వివరించగా, ఆయన పూర్తిగా వినిపించి పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో కేఎల్ఆర్ గారు రైతులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని కలిసి సమస్యను వివరించారు. ఉప ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసి పేద రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఇటీవల భూముల వద్ద అక్రమంగా గోడలు నిర్మిస్తున్నారన్న సమాచారం అందగానే కేఎల్ఆర్ గారు తక్షణమే స్పందించి ఆర్డీవో, ఎమ్మార్వో అధికారులకు సమాచారం ఇచ్చి ఆ పనులను వెంటనే నిలిపివేయించినట్లు రైతులు తెలిపారు.

ప్రతి విషయంలో తమకు అండగా నిలుస్తున్న కేఎల్ఆర్ గారికి కాసువాగు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాసువాగు రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశంపై మాజీ మంత్రులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పేద రైతులపై ఆరోపణలు చేయడం దురదృష్టకరమని విమర్శించారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు ఈ సమస్యపై మౌనం వహించడం బాధాకరమని, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం అన్యాయమని అన్నారు. గతంలో రైతులకు సహాయం చేయకుండా ఇప్పుడు విమర్శలు చేయడం తగదని ఆక్షేపించారు. రైతుల సమస్యలపై నిజానిజాలు త్వరలోనే బయటపడతాయని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని సహించబోమని హెచ్చరించారు.రానున్న రోజుల్లో ఈ సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ప్రతి అర్హుడైన రైతుకు పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని, ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ధృడంగా తెలిపారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్ లో కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పురపాలక సంఘ ఎన్నికలకు ముందు 11వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును అడిగిన వెంటనే సిసి రోడ్ మంజూరు చేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లోనే సిసి రోడ్ మంజూరు చేయించారన్నారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సాయిరాం, మున్సిపల్ కౌన్సిలర్లు తిరుపతి, గఫర్, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, శ్యామ్, రఫిక్ గ్రామస్తులు కిషన్, సాయిలు, సిద్దు, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల చేసుకున్న విద్యార్థులకు ఈనెల 19న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 7,8,9 తరగతులకు సంబంధించిన వారికి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఆన్లైన్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు పది నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

## ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : హాలో ముదిరాజ్.. చలో గాంధీ భవన్.. కార్యక్రమ పిలుపు నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలుతో పాటు పలువురు ముదిరాజ్ నాయకులను స్థానిక పోలీసులు తమ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజుల హక్కులను సాధించుకునే వరకు తమ పోరాటం ఆపమన్నారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ప్రభుత్వం ఆపలేదని, తక్షణమే ముదిరాజులను బిసి-డిశ్రీ నుండి బీసీ ఏలోకి మారుస్తూ తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముదిరాజులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని పోలీసుల విడిచిపెట్టారు.




## మూడో రోజుకు చేరిన ఆర్టిసన్ కార్మికుల నిరవధిక సమ్మె...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఎల్లారెడ్డి పట్టణంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయ ఆవరణలో టీవీఏఈ జెఎసి ఆధ్వర్యంలో ఆర్టిసన్, అన్ మ్యాండ్, పీస్ రేట్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ శాఖలో ఉన్న ఆర్టిసన్ కార్మికులకు ఏఈపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ తో పాటు కన్వర్షన్ ఇవ్వాలన్నారు. అలాగే అన్ మ్యాండ్ కార్మికులను టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ తరహాలో ఆర్టిసన్ కార్మికులుగా గుర్తించాలని, పీస్ రేట్ వర్కులకు జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మెకు స్థానిక మాజీ జెడ్పిటిసి, సీనియర్ నాయకులు షేక్ గయాజుద్దీన్ తన సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. వీరి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ జేఏసీ కో కన్వీనర్ సంతోష్, టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ కో కన్వీనర్ శ్రీకాంత్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ విజయకుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ హరికృష్ణ, ఎల్లారెడ్డి డివిజన్ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదవాలనే రూ. 200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' ఏర్పాటు

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**







ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదవాలని, వారికి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఒకే చోట చదువుకునే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్యాంటిన్ సౌకర్యం, వసతి గృహాలు వంటి అన్ని సదుపాయాలతో ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ విద్యా సంస్థ రూపు దిద్దుకుంటుందని తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ విద్యా అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికి విద్య,వైద్యం,ఉద్యోగం కోసం సిపిఐ పోరాటం:సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.




ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి):

ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్,అంజయ్య నగర్లో ఇంటింటికి సిపిఐ కరపత్రాన్ని పంచుతూ ప్రజలకు సిపిఐ చేసిన సేవ మరియు సిపిఐ అవశ్యకతను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ వనరులను ప్రజలందరికి సమానంగా పంపిణి చేసి అందరికి విద్య,వైద్యం మరియు నివాస సౌకర్యలను ప్రభుత్వమే ఇస్తే సమానత్వం వస్తుందని అలాంటి సమసమాజం కోసం సిపిఐ పోరాడుతుందని అన్నారు.మత,కుల,ప్రాంతం పేరుతో స్వంత ఆస్తులను పెంచుకోవడానికి చేసే రాజకీయ పార్టీలను గుర్తించి సమసమాజ కోసం పోరాటం చేసే సిపిఐ పార్టీ నీ ప్రజలు గుర్తించి సిపిఐ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్,సిపిఐ నాయకులు కృష్ణ వెంకటేష్, కొండయ్య,నర్సయ్య,సంతోష్,సత్యనారాయణ,వెంకట్ మామ,నగేష్,ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్లోనీ సమస్యలు పరిష్కరించాలి

### :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



ప్రజాకలం/ జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

చింతల్ సర్కిల్ రోడమేస్త్రి నగర్ డివిజన్ లేనిన్ నగర్లో బ్లాక్ 16,18 లో కరెంటు స్తంబాలు దూరంగా ఉండటం వల్ల ప్రజలు నిత్యం కరెంటు సమస్యతో ఇబ్బంది పడుతున్నారని,ఈ విషయం పై గతంలో ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారికి స్థానికులు సమస్య తీర్చాలని కోరినప్పటికి ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కావట్లేదని నేడు స్థానిక బస్తి సిపిఐ నాయకులు సాయిలు,స్థానికులు నాయకులు థౌర్యా లు చెప్పగా బస్తిని సందర్శించటం జరిగింది.స్థానికులు ఉమా మహేష్ కి తాము కరెంటు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని అలాగే రోడ్డు సమస్య ఉన్నదని గుంతల వల్ల రాత్రి సమయంలో ప్రమాదల వల్ల గాయాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని ఈ విషయం పై గతంలో కూడా అధికారులకి తెలియచేసినప్పటికి సమస్య అలాగే ఉందని ఇప్పటికైన సమస్య తీర్చాలని కోరారు.సిపిఐ నాయకత్వన సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని స్థానికులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయిలు,తోర్యా నాయక్,మూర్తి,మల్లారెడ్డి,సుమన్,దంజి,భాగ్య,శేఖర్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలు పుష్పమ్మకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

### సిపిఎం నాయకులు మహేందర్ డిమాండ్

### విధులు బహిష్కరించి అంబర్పేట్ ఆలికేఫ్ చౌరస్తాలో ధర్నాకు దిగిన జిహెచ్ఎంసి కార్మికులు

హైద్రాబాద్ ఎప్రిల్ 10(ప్రజాకలం న్యూస్)

అలికేఫ్ చౌరస్తాలో గురువారం ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రమాదంలో మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పుష్పకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబర్పేట్ అలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సిపిఎం నాయకులతో కలిసి ధర్నాకు దిగారు.

ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశిస్తూ మహేందర్ మాట్లాడుతూ హైద్రాబాద్ మహానగరంలో పరిశుద్య కార్మికులు ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పనిచేస్తూ ఇంటికి పోతామో లేదో భరోసా కూడా లేదని అన్నారు.ఇలాంటి సంఘటనలు హైద్రాబాదులో ఈ మధ్యకాలంలో చాలా జరుగుతున్నాయి. ప్రభుత్వం నుండి ఇలాంటి సంఘటనలు జరగకుండా కటిన చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నాయి. మృతి చెందిన పుష్పమ్మకు జిహెచ్ఎంసి నుండి లైఫ్ ఇన్సూరెన్స్ అలాగే ఆర్టీసీ పై ఉన్న ఇన్సూరెన్స్ వెంటనే క్లైమ్ చేసి దానితోపాటు ప్రభుత్వం నుండి 50 లక్షలు రూపాయల నష్టపరిహారం తోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకుడు వెంకటేష్,కిషన్, వెంకటయ్య,టిఆర్ఎస్ లీడర్ సురేష్ గౌడ్,శేఖర్,యాదగిరి, రుద్రి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన . కాలనీల్లో కలెక్టర్ పర్యటన. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావాలి -- జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య.





సంగారెడ్డి , ప్రతినిధి ఏప్రిల్ 10( ప్రజా కలం ): జిహెచ్ఎంసి పరిధిలోని అర్సిపురం మండలం మార్క్స్ నగర్, ఇక్రిశాట్ కాలనీలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,హౌసింగ్ పీడీ చలపతి రావు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారా, ఇళ్ల అవసరం ఉందా లేదా అనే విషయాలను వారితో తెలుసుకున్నారు. జిం5 మోడల్ నిర్మాణంపై వారి అభిప్రాయాలను సేకరించారు.



## సావిత్రిమాయి పూలే నాటిక 50వ స్వర్ణోత్సవ ప్రయోగం సక్సెస్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 10:

మహారాష్ట్రలో "సంఘర్ష్ యాత్రి సావిత్రి" నాటకం 50వ స్వర్ణోత్సవం పూర్తయింది. ఈ మేరకు మహాడ్ సత్యాగ్రహ శతజయంతి సందర్భంగా ఆ సత్యాగ్రహ ప్రధాన నిర్వాహకుడు ఆర్.బి. మోరే రచించిన "మహాడ్ చావదార్ తాల్యా సత్యాగ్రహ" పుస్తకాన్ని కామ్రేడ్ సుబోధ్ మోరే విడుదల చేశారు. ఈ రెండు ఉత్సవాలు బుధవారం సాయంత్రం ముంబైలోని శివాజీ మందిర్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా అతిథిగా దళిత పాంథర్ వ్యవస్థాపకుడు జె.వి పవార్, స్త్రీవాద ఉద్యమ నేత్రి ఛాయా దాతర్, సీనియర్ నాటక రచయిత ప్రేమానంద్ గజ్వీ, రాజ్యాంగ పండితుడు సురేష్ సావంత్ ఆ పుస్తకంపై భాష్యం చేశారు. అనంతరం నాటిక ప్రారంభమైంది. దాని వ్యవధి గంట 15నిమిషాల పాటు కళాకారిణి సంధ్యా పనాస్కర్ ఏకపాత్ర అభినయం అద్భుతంగా నటించారు. ప్రేక్షకుల్ని సాక్షాతూ సావిత్రిమాయి జీవితంలోకి తీసుకువెళ్ళింది. ఆమె పోరాట/సంఘర్ష్ పటిమను కండ్లకు అద్దినట్లు నటించారు. నాటిక రచయిత దర్శకుడు సందేశ్ గైక్వాడ్, మోడరేటర్ అనిల్ కదం, ప్రొడక్షన్ హెడ్ స్వయాన నటి సంధ్యా ల కృషితో రాష్ట్రమంతటా సక్సెస్ తో సాగుతోంది. హాల్లో ప్రగతిశీల, అభ్యుదయ, అంబేడ్కరైట్ కార్యకర్తలంతా డ్రామా పట్ల జైజైలు పలికారు.

## పిపిసిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 10 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేట సొసైటీ కార్యాలయం వద్ద శు



క్రవారం మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఏ గ్రేడు రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389, బి గ్రేడ్ వరి ధాన్యానికి 2,369 రూపాయలు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సిద్ధి శ్రీధర్ గుప్తా, తిరుపతి, దశరథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, రఫీక్, శంకర్, శ్యామ్, శివానందం, సాయిరాం, ఏఈఓ రాజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వాహన దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

భీంగల్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 10 :

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పోలీసులు శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో వాహన దొంగతనాలకు పాల్పడిన ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు.




అరెస్టు చేసిన నిందితుడు పాస్పుల నవీన్, S/o రాములు, వయసు 28 సంవత్సరాలు, కులం వడ్డెర, నివాసం కూకట్‌పల్లి, హైదరాబాద్‌గా గుర్తించారు. పోలీసుల విచారణలో అతను గతంలో కూడా మొత్తం 14 వాహన దొంగతన కేసుల్లో పాల్గొన్నట్లు వెల్లడైంది. ఆర్మూర్ పరిధిలో ఒక హీరో ప్యాషన్ బైక్‌ను దొంగిలించి, ఆ బైక్‌పై భీంగల్ కు వచ్చి, అక్కడ ఒక బజాజ్ ప్యాసింజర్ ఆటోను కూడా దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుండి ఒక హీరో ప్యాషన్ మోటార్ సైకిల్ మరియు ఒక బజాజ్ ప్యాసింజర్ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితుడిని భీంగల్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తిరుపతి అరెస్ట్ చేసి, అనంతరం కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.



# మీ సమాచారం.. మా పరిష్కారం!

## - పూడికతీత పనుల్లో కాలనీ వాసులు భాగస్వాములు కావాలి
## - నగరవాసులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి): వర్షాకాలంలో నగరవాసులను వరదలు ముంచెత్తకుండా ఉండేందుకు నాలాలు, వరద కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిస్థాయిలో తొలగించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్న డీసిల్టింగ్ (పూడికతీత) పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా రహమత్‌నగర్, కృష్ణానగర్, అమీర్‌పేట, గాయత్రినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్.. పనుల తీరును స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు. నాలాల్లో పూడిక తీయడానికి ఎక్కడైనా ఇళ్ల నిర్మాణాల వాకిళ్లు అడ్డుగా ఉంటే, తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తొలగించి వెంటనే పనులు పూర్తి చేయాలని, అప్పుడే వరద ప్రవాహానికి ఆటంకం తప్పుతుందని అధికారులకు సూచించారు. వర్షాలు మొదలైన తర్వాత పూడికతీత లాంటి పెద్ద పనులు చేయలేమని, వేసవి కాలమే ఇందుకు అత్యంత అనుకూలమైన సమయమని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలం నాటికి ఎక్కడా ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు.



క్షేత్రస్థాయిలో జరిగే పనుల్లో పారదర్శకత కోసం కాలనీ సంక్షేమ సంఘాలు భాగస్వాములు కావాలని హైడ్రా కమిషనర్ పిలుపునిచ్చారు. స్థానికులు కృష్ణానగర్, అమీర్‌పేట తదితర డివిజన్ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని డీసిల్టింగ్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "వర్షాకాలంలో ఇబ్బందులు పడేది మీరే.. సమస్య ఎక్కడుందో, దానికి కారణం, పరిష్కారం కూడా మీకు స్పష్టంగా తెలుస్తుంది. ఆ సమాచారాన్ని మాకు చేరవేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని స్థానికులకు భరోసా ఇచ్చారు.

పర్యటనలో భాగంగా రహమత్‌నగర్ వంతెన వద్ద భారీ స్థాయిలో పూడిక తీయడాన్ని పరిశీలించిన ఆయన, కృష్ణానగర్‌లో వేసవిలోనే మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుండటాన్ని గమనించి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రతి వంద మీటర్లకు పూడికతీత ఏ విధంగా జరుగుతుందనే దానిపై కచ్చితమైన స్పష్టత ఉండాలని ఆదేశించారు. పనులను పర్యవేక్షిస్తున్న జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులకు ఎలాంటి యంత్రాలు, మిషనరీ అవసరమైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సమకూర్చుతామని చెప్పారు. విపత్తు నిర్వహణ (డీఆర్ఎఫ్) సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, పూడికతీత పనులకు ఆటంకం కలగకుండా వారు పూర్తిస్థాయిలో సహకరిస్తారని రంగనాథ్ స్పష్టం చేశారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## -సీబీఐటీ మోడల్ యునైటెడ్ నేషన్స్
## -2026లో హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా కలం ప్రతినిధి):** విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ దిశగా ప్రతి విద్యాసంస్థలో తప్పనిసరిగా 'ఎన్విరాన్‌మెంట్ క్లబ్'లను ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సుస్థిర, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాభావాన్ని పెంచాలన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో సీబీఐటీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "మోడల్ యునైటెడ్ నేషన్స్-2026" కార్యక్రమంలో శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. కళాశాలల్లో కల్చరల్, యాంటీ ర్యాగింగ్, ప్లేస్‌మెంట్, స్పోర్ట్స్ క్లబ్‌ల మాదిరిగానే పర్యావరణ క్లబ్‌లను కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ క్లబ్‌ల ద్వారా విద్యార్థుల్లో చెట్లు నాటడం, జల వనరుల పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం తగ్గింపు, పరిశుభ్రత తదితర అంశాలపై విస్తృత చైతన్యం తీసుకురావచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడూ భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రకృతి వనరుల పరిరక్షణలో విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా విద్యాసంస్థలు ముందుకు రావాలని కోరారు.

**రూ. 70 వేల కోట్ల ఆస్తుల పరిరక్షణ..**

హైదరాబాద్ నగరంలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, వరద కాలువల పరిరక్షణను హైడ్రా ప్రతిష్టాత్మకంగా, పెద్ద ఎత్తున చేపట్టిందని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, పార్కులు, నాలాలు, చెరువుల ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, వాటిని నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ. 70 వేల కోట్ల విలువైన ప్రజా ఆస్తులను హైడ్రా కాపాడిందని ఆయన వెల్లడించారు. ప్రాధాన్యతా క్రమంలో నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నామని, తద్వారా వరద ముప్పునకు శాశ్వత అడ్డుకట్ట వేయగలమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు కళాశాల చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సదస్సులో భారీ సంఖ్యలో కళాశాల విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాలాల్లో వంద శాతం పూడికతీత జరగాలి

## : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
## - వర్షాకాలంలో వరద ముప్పు తప్పించేలా ముందస్తు చర్యలు
## - క్షేత్రస్థాయిలో డీసిల్టింగ్ పనుల పరిశీలన
## - వాట్సాప్ గ్రూపుల ద్వారా కాలనీ వాసులు సమాచారం ఇవ్వాలని పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజాకలం ప్రతినిధి): వర్షాకాలంలో నగరవాసులను వరదలు ముంచెత్తకుండా ఉండేందుకు నాలాలు, వరద కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిస్థాయిలో తొలగించాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్న డీసిల్టింగ్ (పూడికతీత) పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రహమత్‌నగర్, కృష్ణానగర్, అమీర్‌పేట, గాయత్రినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్.. పనుల తీరును స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు. నాలాల్లో పూడిక తీయడానికి ఎక్కడైనా ఇళ్ల నిర్మాణాల వాకిళ్లు అడ్డుగా ఉంటే, తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తొలగించి వెంటనే పనులు పూర్తి చేయాలని, అప్పుడే వరద ప్రవాహానికి ఆటంకం తప్పుతుందని అధికారులకు సూచించారు. వర్షాలు మొదలైన తర్వాత పూడికతీత లాంటి పెద్ద పనులు చేయలేమని, వేసవి కాలమే ఇందుకు అత్యంత అనుకూలమైన సమయమని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలం నాటికి ఎక్కడా ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే పనుల్లో పారదర్శకత కోసం కాలనీ సంక్షేమ సంఘాలు భాగస్వాములు కావాలని హైడ్రా కమిషనర్ పిలుపునిచ్చారు. స్థానికులు కృష్ణానగర్, అమీర్‌పేట తదితర డివిజన్ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని డీసిల్టింగ్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "వర్షాకాలంలో ఇబ్బందులు పడేది మీరే.. సమస్య ఎక్కడుందో, దానికి కారణం, పరిష్కారం కూడా మీకు స్పష్టంగా తెలుస్తుంది. ఆ సమాచారాన్ని మాకు చేరవేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని స్థానికులకు భరోసా ఇచ్చారు. పర్యటనలో భాగంగా రహమత్‌నగర్ వంతెన వద్ద భారీ స్థాయిలో పూడిక తీయడాన్ని పరిశీలించిన ఆయన, కృష్ణానగర్‌లో వేసవిలోనే మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుండటాన్ని గమనించి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రతి వంద మీటర్లకు పూడికతీత ఏ విధంగా జరుగుతుందనే దానిపై కచ్చితమైన స్పష్టత ఉండాలని ఆదేశించారు. పనులను పర్యవేక్షిస్తున్న జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులకు ఎలాంటి యంత్రాలు, మిషనరీ అవసరమైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సమకూర్చుతామని చెప్పారు. విపత్తు నిర్వహణ (డీఆర్ఎఫ్) సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, పూడికతీత పనులకు ఆటంకం కలగకుండా వారు పూర్తిస్థాయిలో సహకరిస్తారని రంగనాథ్ స్పష్టం చేశారు.

# యోగా సాధన ద్వారా మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చు

## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రహదారులు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై




యోగా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పాల్గొని ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్ , హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ మరియు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ డాక్టర్ పూనం డిపిఓ అక్రమ్ మరియు అధికారులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాదర్గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూములపై అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 10,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్‌లో 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యాక్రమణ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య, పట్నం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సర్వే నంబర్ 673లో కొందరు కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సుమారు 600 మంది రైతులను బౌన్సర్లు, గుండాలను ఉపయోగించి బెదిరిస్తూ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు.ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అలాంటి కాంగ్రెస్ నేతలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చుట్టూ రేకులతో బారికేడ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కోర్టులకు సంబంధించిన భూముల్లో రైతుల బోర్లు పగలకొట్టి, వ్యవసాయం చేసుకునే రైతులను బలవంతంగా వెళ్లగొడుతున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ భూముల్లో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఆర్డీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com